## పులి దాడిలో మృతి చెందిన ఆవులకు పరిహారం దాడిలో మృతి చెందిన 24 గంటల లోపే పరిహారం అందజేత..



కాసిపేట నవంబర్ 5 (వుదయం విలేకరి)అటవీ శాఖ చరిత్రలోనే పెద్దపులి,చిరుత పులి దాడిలో మృతి చెందిన ఆవులకు 24 గంటల లోపే ఆర్థిక సహాయాన్ని అందించి అటవీ శాఖ అండగా ఉంటుందని తెలియజేశారు ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని మామిడి గూడా గ్రామపంచాయతీ పరిధి గొందుగూడెం కు చెందిన రైతు ఆత్రం చిత్రు కు చెందిన మూడు ఆవులు ఆదివారం సాయంత్రం లక్షెట్టిపేట రేంజ్ లోని మేడారం సెక్షన్ పరిధిలో మేతకు వెళ్లగా మూడు ఆవుల పై పెద్దపులి,చిరుతలు దాడి చేసాయి.. ఈ దాడిలో మూడు ఆవులు మృతి చెందాయి.. ఈ విషయం తెలుసుకున్న లక్షెట్టిపేట ఎఫ్ ఆర్ ఓ సుభాష్ ,ముత్యంపల్లి సెక్షన్ డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, కాసిపేట పశు వైద్యాధికారి తిరుపతి పంచనామా నిర్వహించి, వాటి విలువ రూ.. 39 వేలు నిర్ణయించగా మంచిర్యాల ఎఫ్ డీ ఓ సర్వేశ్వర్, డి ఎఫ్ ఓ మంచిర్యాల, ఎఫ్ డీ పీ టి కావ్వాల్ సూచన మేరకు బాధిత రైతు ఆత్రం చిత్రు కి 33000 రూపాయల పరిహార చెక్కు ను అందజేసారు.. ఎవరైనా రైతుల ఆవులు పులి దాడిలో మృతి చెందితే తమకు సమాచారం అందిస్తే సహాయం అందిస్తామని చెప్పారు. అటవీ ప్రాంతంలో చిరుత పులి, పులులకు హాని కలగకుండా చూడాలని కోరారు.. వన్యప్రాణులను వేటాడానికి ప్రయత్నాలు చేయకూడదని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో మనుషులు ఎవరు కూడా వెళ్లొద్దని పులి కి సంబంధించిన సమాచారం తెలిస్తే సంబంధిత అటవీ అధికారులకి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ఎఫ్ ఎస్ ఓ అహ్మద్ ఆలీ, ఎఫ్ బి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు తల్లి పాలను అందించాలి.

### ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది.
### ఘనంగా ఆశా డే కార్యక్రమం.
### డిప్యూటీడిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్.



ఖానాపురం నవంబర్ 5 వుదయం ప్రతినిధి.పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలను అందిస్తే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి పుట్టిన బిడ్డకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉంటుందని డిప్యూటీడిఎంహెచ్ఓ డాక్టర్ ఐ ప్రకాష్ వైద్య సిబ్బందికి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆశా డే కార్యక్రమం సందర్భంగా ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి పలు సలహా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య,పల్లె డాక్టర్లు డాక్టర్ రుచిత, డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత,సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, వైద్య సిబ్బంది కనకలక్ష్మి,వరోషిని,సునీత,సుజాత, జ్యోతి, వినోద,ప్రతిభ,జ్యోతి,రమ్య,ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి,ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్,
హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం మరియు సాయుధ సంఘర్షణలో పర్యావరణ దోపిడీ

## – అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ నిరోధక దినోత్సవం ఆవిర్భావం





యుద్ధం మరియు సాయుధ సంఘర్షణలో పర్యావరణ దోపిడీని నిరోధించదమే అంతర్జాతీయ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 6 న జరుపుకునే అంతర్జాతీయ దినోత్సవం. యుద్ధం మరియు సాయుధ సంఘర్షణలలో పర్యావరణ దోపిడీని నిరోధించే అంతర్జాతీయ దినోత్సవం. నవంబర్ 5, 2001న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ద్వారా కోఫీ అట్టా అన్నన్ సెక్రటరీ జనరల్గా ఉన్న సమయంలో స్థాపించబడింది. నవంబర్ 6ని యుద్ధం మరియు సాయుధ సంఘర్షణలో పర్యావరణ దోపిడీని నిరోధించే అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించింది.

శాంతి పరిరక్షకుడు మట్టిలో మొక్క నాటడానికి మొగ్గ చూపుతాడు.

ఆఫ్రికన్ యూనియన్–యుఎన్ హైబ్రిడ్ ఆపరేషన్ ఇన్ డార్ఫర్ తో నేపాల్ శాంతి పరిరక్షకుడు సుడాన్లోని ఎల్ ఫాషర్లోని యుఎన్ఏఎంఐడి ప్రధాన కార్యాలయం వెలుపల ఒక చెట్టును నాటారు. మరణించిన మరియు గాయపడిన సైనికులు మరియు పౌరులు, నాశనం చేయబడిన నగరాలు మరియు జీవనోపాధి పరంగా మానవత్వం ఎల్లప్పుడూ తన యుద్ధ ప్రాణనష్టాలను లెక్కించినప్పటికీ, పర్యావరణం తరచుగా యుద్ధం యొక్క ప్రచారం లేని బాధితులుగా మిగిలిపోయింది. నీటి బావులు కలుషితం చేయబడ్డాయి, పంటలు తగలబడ్డాయి, అడవులు నరికివేయబడ్డాయి, నేలలు విషపూరితం చేయబడ్డాయి, మరియు సైనిక ప్రయోజనాల కోసం జంతువులను చంపబడ్డాయి. అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం గత 60 సంవత్సరాలలో, అన్ని అంతర్గత సంఘర్షణలలో కనీసం 40 శాతం సహజ వనరుల దోపిడీతో ముడిపడి ఉంది, కలప, వజ్రాలు, బంగారం మరియు వంటి అధిక–విలువైన వనరులు చమురు, లేదా సారవంతమైన భూమి మరియు నీరు వంటి అరుదైన వనరులు. సహజ వనరులకు సంబంధించిన సంఘర్షణలు కూడా రెండింతలు తిరిగి వచ్చే అవకాశం ఉన్నట్లు కనుగొన్నారు.

పర్యావరణంపై చర్య అనేది సంఘర్షణ నివారణ, శాంతి పరిరక్షణ మరియు శాంతి స్థాపన వ్యూహాలలో భాగమని నిర్ధారించడానికి ఐక్యరాజ్యసమితి చాలా ప్రాముఖ్యతనిచ్చింది. ఎందుకంటే జీవనోపాధి మరియు పర్యావరణ వ్యవస్థలను నిలబెట్టే సహజ వనరులు నాశనం చేయబడితే మన్నికైన శాంతి ఉండదు. 27 మే 2016న, యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ అసెంబ్లీ %ఖచీజుూ/ జుూ. 2/=వం%. 15 తీర్మానాన్ని ఆమోదించింది, ఇది సాయుధ పోరాట ప్రమాదాన్ని తగ్గించడంలో ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు మరియు స్థిరంగా నిర్వహించబడే వనరుల పాత్రను గుర్తించింది. పూర్తి అమలుకు దాని బలమైన నిబద్ధతను పునరుద్ఘాటించింది. సాధారణ అసెంబ్లీ తీర్మానం 70/1లో "మా ప్రపంచాన్ని మార్చడం: సుస్థిర అభివృద్ధి కోసం 2030 ఎజెండా " అనే శీర్షికతో సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ జాబితా చేయబడింది.

### సంబంధిత ఆచారాలు

1).ప్రపంచ పర్యావరణ దినోత్సవం
2).అంతర్జాతీయ శాంతి దినోత్సవం
3).యుఎన్ శాంతి పరిరక్షకుల అంతర్జాతీయ దినోత్సవం
4).అంతర్జాతీయ అటవీ దినోత్సవం
5).ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం
6).అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే

మనం అంతర్జాతీయ దినోత్సవాలను ఎందుకు జరుపుకుంటాము?

అంతర్జాతీయ రోజులు మరియు వారాలు ఆందోళన కలిగించే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి, ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి రాజకీయ సంకల్పం మరియు వనరులను సమీకరించడానికి మరియు మానవత్వం సాధించిన విజయాలను జరుపుకోవడానికి మరియు బలోపేతం చేయడానికి జరుపుకునేవి. అంతర్జాతీయ రోజుల ఉనికి ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముందే ఉంది, అయితే యుఎన్ వాటిని శక్తివంతమైన న్యాయవాద సాధనంగా స్వీకరించింది.

**శాంతి మరియు భద్రత**

యుద్ధం యొక్క శాపంగా భవిష్యత్తు తరాలను రక్షించడం ఐక్యరాజ్యసమితిని సృష్టించడానికి ప్రధాన ప్రేరణ, దీని వ్యవస్థాపకులు రెండు ప్రపంచ యుద్ధాల వినాశనం ద్వారా జీవించారు. యుఎన్ సృష్టించినప్పటి నుండి, వివాదాలు యుద్ధంలోకి రాకుండా నిరోధించడానికి లేదా సాయుధ సంఘర్షణల తర్వాత శాంతిని పునరుద్ధరించడానికి మరియు యుద్ధాల నుండి ఉద్భవిస్తున్న సమాజాలలో శాశ్వత శాంతిని పెంపొందించడానికి తరచుగా పిలవబడుతోంది. యుద్ధంలో పర్యావరణ దోపిడీని నిరోధించడం దీర్ఘకాలిక శాంతి–నిర్మాణ ప్రయత్నాలకు దోహదం చేస్తుంది. సాయుధ పోరాట సమయాల్లో పర్యావరణ దోపిడీని నిరోధించడానికి ప్రభుత్వాలు, సంస్థలు మరియు వ్యక్తులు కలిసి పనిచేయడానికి ఈ రోజు ఒక పిలుపుగా పనిచేస్తుంది.

**ఈ మధ్యన జరిగిన ఘటనలు**

రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వారి సహజ వాతావరణాన్ని దెబ్బతీసింది, దాని నదులు మరియు సరస్సులను కలుషితం చేసింది, దాని నేలను కలుషితం చేస్తుంది, అడవులను పారద్రోలుతోంది. అరుదైన స్థానిక మరియు వలస జాతుల జనాభా చాలా నష్టాలను చవిచూసింది, పక్షులు చనిపోయాయి మరియు వాటి వలస మార్గాలను మార్చాయి. దశాబ్దాల తరబడి పరిరక్షణ ప్రాజెక్టుల కోసం వారి ప్రయత్నాలు ధ్వంసమయ్యాయి. రెండు దేశాలలో, నీటి కాలుష్యం చాలా తీవ్రంగా ఉంది, ఉపరితల నీటిలో 75 శాతం మరియు మొత్తం నీటిలో 50 శాతం ఇప్పుడు కలుషితమైంది.

ఇజ్రాయెల్–గాజా మధ్య జరుగుతున్న యుద్ధం, తాగునీటి కొరతతో సహా భారీ పర్యావరణ ప్రభావాన్ని కూడా ఇచ్చింది. గాజా జలాశయం నుండి 96 శాతం నీరు ఇప్పుడు మానవ వినియోగానికి పనికిరాదని యునిసెఫ్ నివేదించింది మరియు గాజాన్లలో పదోవంతు మాత్రమే సురక్షితమైన నీటిని నేరుగా పొందగలుగుతారు మరియు పిల్లలు ఎక్కువగా బాధితులు. నీటి కొరత, కాలుష్యం,

వ్యర్థాల ఉత్పత్తి మరియు పారవేయడం వంటి తీవ్రమైన పర్యావరణ సంక్షోభాలతో ఇజ్రాయెల్కు కూడా అదే ఉంది.

యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ గత 60 సంవత్సరాలలో, అన్ని అంతర్గత సంఘర్షణలలో కనీసం 40 శాతం సహజ వనరులైన చమురు, బొగ్గు, కలప, బంగారం, వజ్రం లేదా సారవంతమైన వంటి అరుదైన వనరుల దోపిడీతో ముడిపడి ఉందని కనుగొంది. భూమి మరియు నీరు, జీవనోపాధిని, జీవావరణ వ్యవస్థలను నిలబెట్టే సహజ వనరులు ధ్వంసమైతే ఎప్పటికీ మన్నికైన శాంతి ఉండదని తెలుస్తోంది. పేలుడు పదార్థాలు, మందుగుండు సామాగ్రి మరియు రసాయనాల వాడకం మానవ మరియు పర్యావరణ ఆరోగ్యానికి హాని కలిగించే విష పదార్థాలను విడుదల చేస్తుంది. వివాదాస్పద ప్రాంతాలలో నీటి వనరుల కలుషితం ఒక ముఖ్యమైన ఆందోళన. నీటి వనరులు కలుషితమవుతాయి, వాటిని త్రాగడానికి మరియు వ్యవసాయ వినియోగానికి సురక్షితం కాదు. ఈ కాలుష్యం దీర్ఘకాలిక ఆరోగ్య పరిణామాలను కూడా కలిగిస్తుంది.

వివిధ ప్రయోజనాల కోసం చెట్లను నరికివేయడం, ఇంధనం, నిర్మాణం మరియు సైనిక కార్యకలాపాల కోసం క్లియరింగ్ ప్రాంతాలతో సహా తరచుగా వివాదాలు అటవీ నిర్మూలనకు దారితీస్తాయి. అటవీ నిర్మూలన నేల కోతకు మరియు జీవవైవిధ్యం నష్టానికి దారితీస్తుంది. కొన్ని సంఘర్షణ ప్రాంతాలలో, చట్ట అమలు మరియు పాలనలో వైఫల్యం కారణంగా అక్రమ వన్యప్రాణుల వేట మరియు అక్రమ రవాణా పెరుగుతుంది. ఇది హాని కలిగించే జాతులను ప్రమాదంలో పడేస్తుంది మరియు జీవవైవిధ్యానికి ముప్పు కలిగిస్తుంది. సైనిక కార్యకలాపాల నుండి గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలు మరియు మౌలిక సదుపాయాల నష్టంతో సహా సాయుధ పోరాటాల కార్బన్ పాదముద్ర వాతావరణ మార్పులకు దోహదం చేస్తుంది. యుద్ధానికి ఉపయోగించే రసాయన మరియు అణ్వాయుధాల వంటి కొత్త సాంకేతికతలు దీర్ఘకాలిక పరిణామాలతో పర్యావరణానికి మరింత విధ్వంసం కలిగించాయి. వాస్తవానికి, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు మరియు స్థిరంగా నిర్వహించబడే వనరులు సాయుధ పోరాట ప్రమాదాన్ని తగ్గిస్తున్నాయి.



## నాగుల చవితి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.

### పసునూటి కాలువ నాగమయ్య ఆలయం, ద్వారకపేట.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 5.నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట, పసుపునూటి కాలువ, కార్తీక మాసం శుద్ధ నాగుల చవితి మంగళవారం పర్వదిన శుభ సందర్మబంగా పసుపునుటి కాలువ మీద నాగమయ్య ఆలయంలో సుబ్రహ్మణ్యం స్వామి కీ గత 30 సంవత్సరాల నుండి నాగదేవతకీ నిత్య పూజలు, పాలాభిషేకాలు, భక్తులచే మొుక్కులు సంతాన, వివాహాది నాగదోషములు, అర్చనాది పూజా కార్యక్రమాలు అన్నీ కూడా నిర్విరామంగా జరుగుతున్నాయి, భక్తుల కోరికలకు నిలువై ఉన్న దేవాలయం లో ఈ కార్తీక శుద్ధ చవితి నాగుల చవితి మంగళవారం రోజున ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకములు అర్చనలు ఘనంగా జరిగాయి, భక్తులందరూ కూడా అట్టి సమయానికి దర్శి%శీ%చుకొని పుట్టలో పాలు పోసి అమ్మవారికి చలిమిడి ముద్దను సమర్పించి నాగమయ్య కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, శ్రీఖరా చార్యులు భక్తులకు ఆర్చన ఆశీర్వాదములు ఘనంగా ఇచ్చారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కోడి పిల్లలు పంపిణీ



ముథోల్, నవంబర్ 2,(వుదయం ప్రతినిధి)మహిళల సాధికారతను పెంపొందించాలని ఎంపీడీఓ శివ కుమార్ అన్నారు. మహిళల శక్తి కేంద్ర గ్రూప్ సభ్యులకు ఒక వెయ్యి కోడి పిల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శివ కుమార్ మాట్లాడుతూ మహిళా శక్తి కేంద్రం "నైపుణ్య అభివృద్ధి, ఉపాధి, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్యం మరియు పోషకాహారం కోసం అవకాశాలతో గ్రామీణ మహిళలను సాధికారతపరచడానికి ఒక స్టార్ట్ కన్వర్జెంట్ సపోర్ట్ సేవలను" అందించడానికి ఉద్దేశించబడిందని అన్నారు. గ్రామీణ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి మరియు అవగాహన పెంపొందించడం, శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా వారికి సాధికారత కల్పించ వచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గురుచారణ్, ఐకెపి సీఏ లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి

### –జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్






మహబూబాబాద్, నవంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి ):రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.మరిపెడ మండలం చిల్లంచెర్ల, రాంపూర్, దంతాలపల్లి, పెద్దముప్పారం,పెద్ద వంగర, లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పెద్ద వంగర అంగన్వాడీ కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని.సన్నరకం, దొడ్డు రకం, కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని, రైతు యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చర్, వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు, ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, రైస్ మిల్లర్లు సహకరించాలని, జిల్లా వ్యాప్తంగా (226) కేంద్రాలు కొనసాగుతున్నాయని.పెద్దవంగర అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పోషక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్, మ్యామ్, పిల్లల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, సెంటర్ నిర్వాహకులు సంబంధిత తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ల్యూసిడా హ్యాండ్ రైటింగ్ శిక్షణకు విశేష స్పందన...



కుత్బుల్లాపూర్, నవంబర్ 5,(వుదయం ప్రతినిధి ),జగద్గిరి గుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో జీతెందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉచిత చేతి రాత శిక్షణకు విశేష స్పందన లభించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు నేర్చున్న మెలుకువలతో మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు...



కుత్బుల్లాపూర్, నవంబర్ 5,(వుదయం ప్రతినిధి ),బోయిన్ పల్లి లోని గాంధీ ఐడియాలజీ సెంటర్ శ్రీలత గార్డెన్ వద్ద కాంగ్రెస్ పార్టీ కులగణన కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి యూనివర్సిటీకి పేరు తీసుకురావాలి.!

**– కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ వెంకయ్య**



హనుమకొండ, నవంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : సౌత్ జోన్ యూనివర్సిటీ లాన్ టెన్నిస్ పోటీల్లో రాణించి కాకతీయ యూనివర్సిటీకి పేరు తీసుకురావాలని కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ డాక్టర్ వై.వెంకయ్య అన్నారు. మంగళవారం కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో అంతర్ కళాశాల కళాశాలల లాన్ టెన్నిస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వై వెంకయ్య మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ ఔత్సాహిక క్రీడాకారులు ప్రోత్సహిస్తుందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు, కిట్స్ కళాశాల అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ నుంచి పలువురు క్రీడాకారులు జాతీయ, సౌత్ జోన్, ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో రాణించారని తెలిపారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని గుర్తు చేశారు. కిట్స్ కళాశాల స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ లాన్ టెన్నిస్ పోటీలకు అద్భుత స్పందన ఉందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల పురుషుల, మహిళల విభాగంలో నుంచి దాదాపు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి సౌత్ జోన్ పోటీలకు పంపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్లు వెంకటస్వామి, అఫ్జల్, కిషన్, పవన్, ఫిజికల్ డైరెక్టర్లు ప్రభాకర్ గౌడ్, కుమార్, శ్రీధర్, పెరుమాండ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండోలు మాత్రమే రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తాయి

అలంపూర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)రైతుల అన్ని అవసరాలను తీర్చగల ఏకైక సంస్థలు సింగిల్ విండోలే అని మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ డీజీఎం దమయంతి స్పష్టం చేశారు.



ఒకప్పుడు ఆర్థికంగా బలహీనంగా ఉన్న అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో నేడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే మోడల్ సొసైటీగా మారిపోయింది. అద్భుతమైన ప్రగతిని సాధించి, మిగతా సొసైటీలకు ఇన్స్పిరేషన్ గా నిలిచిందని డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ దమయంతి అన్నారు. మంగళవారం ఆమె బ్యాంకు అధికారులతో కలిసి క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా అయిజ సింగిల్ విండోను సందర్శించారు. గతంలో నష్టాల్లో కూరుకుపోయిన ఈ సింగిల్ విండో, నేడు బ్యాంకు దృష్టిలో లాభసాటి సంస్థగా మారింది. రైతులకు, సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో అనేక సేవలు అందిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది. సింగిల్ విండో అంటే కేవలం స్వల్పకాలిక, దీర్ఘకాలిక లోన్లు ఇచ్చే సంస్థ అనే ఇమేజ్ ను అయిజ సింగిల్ విండో పూర్తిగా మార్చేసింది అని దమయంతి అన్నారు.

ఉమ్మడి జిల్లాలో కొన్ని సింగిల్ విండోలు లోన్లు పెంచి డెవలప్ అయ్యాయి. అయిజ సింగిల్ విండో మాత్రం కొత్త కొత్త ఐడియాలతో రైతులకే కాదు, సామాన్యులకు కూడా సూపర్ గా సహకారం అందిస్తోంది. ఇది నిజంగానే ఒకప్పుడు ఆర్థికంగా వెనుకబడిన సంస్థ ఎలా అభివృద్ధి చెందగలదో చూపిస్తోందని ఆమె అన్నారు.

గతంలో సింగిల్ విండోలు మార్క్‌ఫెడ్ ద్వారా వచ్చే ఎరువులు మాత్రమే అమ్మేవి. అయిజ సింగిల్ విండో కోరమండల్ ఫ్యాక్టరీ లాంటి పెద్ద కంపెనీల నుంచి ఫెర్టిలైజర్ లైసెన్సులు తీసుకుంది. ప్రైవేట్ డీలర్లతో పోటీ పడి రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన రసాయనిక ఎరువులు అందిస్తోంది. బహిరంగ మార్కెట్లో దొరకని నాణ్యమైన క్రిమిసంహారక మందులు కూడా ఇక్కడ తక్కువ ధరకే దొరుకుతున్నాయి. దీంతో రైతులు నష్టపోకుండా ఉంటున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే నిత్యావసరాలు అందించే కార్యక్రమాన్ని కూడా అయిజ సింగిల్ విండో స్టార్ట్ చేసింది. ప్రైవేటు సూపర్ మార్కెట్లకు దీటుగా కార్పొరేట్ సూపర్ మార్కెట్‌ను మండల స్థాయిలో ఏర్పాటు చేసి సక్సెస్‌ఫుల్‌గా నడుపుతున్న పాలకవర్గాన్ని దమయంతి అభినందించారు. ఇతర సింగిల్ విండోలు కూడా దీన్ని ఫాలో అయితే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, డీసీసీబీ ఏజీఎం రమేష్, గద్వాల బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు, సూపర్‌వైజర్ రవికుమార్, సిబ్బంది జీవన్, భీమార్జున్ రెడ్డి, రాజు, శిరీష, లావణ్య, శారద, లక్ష్మి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

### శివాలయానికి పోటెత్తిన భక్తజనం





సంగెం ,నవంబర్05(వుదయం ప్రతినిధి): సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం నాగుల చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి పూల సజ్జలతో పుట్ట వద్ద మహిళలు, యువతులు, బారులు తీరారు. భక్తులు పుట్టలో పాలు పోయుటానికి తెల్లవారుజాము నుండి పుట్టలో పాలు పోసేందుకు బారులు తీరారు. మహిళలు పెద్ద ఎత్తున పుట్ట వద్దకు వెళ్లి పూజలు చేసి పుట్టలో పాలు పోసి నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేసి పాము కలుగుల్లో పాలు పోసి పూజించారు. పసుపు, కుంకుమ, సాంబ్రాణి, అగర్ బత్తీలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సాగర్ శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పుట్టపై దీపం వెలిగించి పూలు, పండ్లు పెట్టి నాగేంద్రుడి కృప కటక్షాలు తమపై ఉండాలని మట్టి బొట్టు పెట్టుకుని పూజలు నిర్వహించారు. కార్తీక తొలి మంగళవారం నాగుల చవితి పండుగ రావడంతో విశేష పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పుట్టలో పాలు పోసేందుకు వచ్చిన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. నాగుల చవితి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో జాతరను తలపించింది.

## ఈనెల 11న జరిగే జర్నలిస్టు మీడియా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జర్నలిస్టులు విజయవంతం చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఆధ్వర్యములో జరగబోవు రాష్ట్ర కార్యవర్గ సవేశం నవంబర్ 11వ తేదిన ఏర్పాటు కోసం కొత్తగూడెం రిటైడ్ ఉధ్యోగుల ఫెంక్షనర్స్ భవన్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చెసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఢిల్లీ నుండి ఎన్ యూ జె ఐ యూనియన్ జాతీయ అధ్యక్షులు రాస్ బిహారీ మరియు రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్ల కొత్తగూడెం లో జరగనుంది. 11/11/2024 వుదయం 10.30 గంటలకి సోమవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ కి అనుబంధ సంస్థ గా వున్న నేషనల్ యూనియన్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యములో జరుపుటకు ఈ సవేశాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు ఎప్పటి నుండో కీలకంగా వున్న జర్నలిస్టుల పలు సమస్యలపై ప్రసంగించేదరు. ఈ మధ్య కాలంలో తెలంగాణ హై కోర్ట్ జర్నలిస్టులపై గత ప్రభుత్వం తీసుకొచ్చిన 239 జీవో నెంబర్ నీ రద్దు చేసిన విషయం అందరికి విదితమే దీనిపై వివరణ,





1, హెల్త్ కార్డులు జారీ విషయములో వివరణ.

2,ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకి అక్రిటీడేషన్ కార్డులు ఇవ్వాలని చర్చ.

3,ఇండ్ల స్థలాలు గూర్చి వివరణ.

4, కొన్ని యూనియన్ లు సొసైటీలు పెట్టి జర్నలిస్టులను అయోమయానికి గురిచేస్తున్న సంఘటనలపై వివరణ,

5, ప్రతి జర్నలిస్టు కి జివిత భీమ విషయములో కీలకమైన సమాచారం.

6, రిటైర్డ్ జర్నలిస్టులకి 15,000 వెలు పెన్షన్,

7,రాష్ట్రములో యూ ట్యూబ్ చానెల్ లపై చర్చ గోష్టి.

8,రాష్ట్రములో ప్రతి జిల్లాకి ఒక నూతన జర్నలిస్టు భవనం ఏర్పాటు.

9, జర్నలిస్టులపై అక్రమ కేసులు దాడులపై అవగాహన కల్పిస్తూ ఒక ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేయాలని నివేదిక. ఇలా రకరకాల పలు సమస్యల పై సమావేశం వుంటుంది, కావున ప్రతి జిల్ల నుండి మన యూనియన్ సభ్యులు. కొత్త వారు కూడా హాజరై ఈ సమావేశాన్ని అన్ని జిల్లాల జర్నలిస్టు లు పాల్గొని విజయ వంతం చేస్తారని ఆశిస్తున్నాను.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వివిధ మండలాల విలేకరులు మరియు వివిధ పత్రికల స్టాఫ్ రిపోర్టులు పాల్గొనడం జరిగింది విలేకరులు :- కురుపెల్లి శంకర్ జనం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొప్పుల రమేష్ మన ప్రగతి కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ దాసరి సాంబయ్య ఖమ్మం ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో. ఇంచార్జ్. తెలంగాణ సీమ రత్నం న్యూస్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కత్తి బాలకృష్ణ ఏసి 24 టీవీ న్యూస్ నేటి వెలుగు దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ విష్ణువర్ధన్ ఆర్ స్టూడియో ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో అండ్ ఇంచార్జ్ జి సత్యనారాయణ, జక్కుల పాల్గొన, పాతకట్ల రవి, ఎస్ ప్రవీణ్ చర్మినార్ న్యూస్ జిల్లా స్టాపర్ సిహెచ్ ప్రేమ్ కుమార్ చార్మినార్ న్యూస్ టౌన్ రిపోర్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిహెచ్ వెంకన్న రిపోర్టర్ బూర్గంపాడు చార్మినార్ డి రమణ మీ వార్త రిపోర్టర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే

నర్సాపూర్ అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి ) సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ ఆసిఫ్ తండ్రి:మమ్ము మంగళవారం ఉదయం గుండె పోటుతో



మృతి చెందారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి వారి అంత్య క్రియలకు హాజరై వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మనోధైర్యాన్ని చెప్పారు, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్,సత్యం గౌడ్,మొహమ్మద్, మాయిని శ్రీకాంత్ ,వీరేందర్ , ఇబ్రహీం ,ట్రాన్స్పోర్ట్ హమేద్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు

## వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి

**– తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్**

**– ప్రజలకు పారదర్శక సేవలందించాలన్న డిజిపి పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన**

**– పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర సమీక్షా సమావేశం**





వనపర్తి నవంబర్ 05(వుదయం ప్రతినిధి):వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు.

మంగళవారం డిజిపి కార్యాలయం నుండి పోలీస్ ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి దృశ్య నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్థ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీసుశాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై రవి ప్రకాష్, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోరు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ప్రజలు కష్టాల్లో ఉంటె ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాత్రం విదేశీ జల్సాలా...?

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్ కుమార్**

గద్వాల నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్రనాయకుడు డా.కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ గద్వాల ప్రజలు తీవ్ర ఇబ్బందులలో ఉంటె ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాత్రం ప్రభుత్వ సొమ్ముతో విదేశీ జల్సాలు చేస్తున్నాడు అని దానికి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ముఠానాయకుడు అని దుయ్యబట్టారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో లండన్లో అంతర్జాతీయ టూరిజం ఎక్స్పో లో తెలంగాణ టూరిజం శాఖ తరుపున స్టాల్ ఏర్పాటు చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 5 మంది ఎమ్మెల్యే లకు ఏమి పని అని డా.కురువ విజయ్ కుమార్ ప్రశ్నించారు. బిజ్వారం గ్రామానికి చెందిన బీసీ వడ్డే రాజేశ్వరి మృతికి కారణమైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోదరుడు బండ్ల రాజశేఖర్ రెడ్డి ని కాపాడటం కోసం పోలీసులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అరెస్టు కాకుండా చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కూడా ఈ కేసులో ఏ 2 గా చేర్చి శిక్షించాలని ప్రభుత్వాన్ని విజయ్ కుమార్ డిమాండ్ చేశాడు. నడిగడ్డలో బండ్ల కుటుంబం చేతిలో ఇప్పటికే అనేకమంది అమాయక ప్రజలు చనిపోయారు. చనిపోయిన పేదవారి శవాలకు వెలకట్టే బండ్ల కుటుంబాన్ని పీడీ యాక్టు పెట్టి కఠినంగా శిక్షించాలి అని అన్నారు. ఒకవేళ రాజేశ్వరి మృతి వెనుక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి లేకపోతె ఇప్పటివరకు అమ్మాయి కుటుంబ సభ్యులను ఎందుకు పరామర్శించలేదు. అదేవిదంగా



నిందితుడిని అరెస్టు చేయమని పోలీసులను ఎందుకు డిమాండ్ చేయడంలేదు అని విజయ్ ప్రశ్నించారు. అసలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీనుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ లోకి ఎందుకు వెళ్ళాడు. మళ్ళీ నేను బిఆర్ఎస్ లోకి ఎప్పుడైనా వెలుతాను అని అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. నేను ఒక్కటే అడుగుతున్నా ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీనా...? కాంగ్రెస్ పార్టీనా...? నీవు ఆగట్టున ఉంటావా...? ఈగట్టున ఉంటావా...? నీకు చిత్తశుద్ధి ఉంటె వెంటనే ప్రజలకు సమాధానం చెప్పు. జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసుకు సంబందించిన డాక్యూమెంట్ల ను వెంటనే పార్టీ అధిష్టానానికి హ్యాండ్ ఓవర్ చేయాలని కురువ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, మంద మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, బీచుపల్లి, మాత్తళి, రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి భజన మండపానికి భూమి పూజ...

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి నవంబర్ 05 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో మల్లన్న స్వామి ఆలయంలో భజన మండపానికి మాజీ ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డ్ మెంబర్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కృషితో 10 లక్షల నిధులు మంజూరు కాగా మంగళవారం రేగుంటలోని మల్లన్న స్వామి దేవాలయం వద్ద భజన మండపానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన (భూమి పూజ) చేశారు.

ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ని సన్మానించారు తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు మెంబర్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కీ యాదవ సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు


# మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన అక్షిత...

**-అక్షితను అభినందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అర్బన్ కాలనీలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన తుమ్మ రాజేశం శ్రీదేవి దంపతుల కుమార్తె తుమ్మ అక్షిత తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి జగిత్యాల లోని మెడికల్ కళాశాలలో ఎంబీఎస్ సీట్స్ సాధించడంతో కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం తుమ్మ అక్షిత స్వగృహానికి వెళ్లి ఆమెను అభినందించి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తోట నారాయణ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తుమ్మ అక్షిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సర్టిఫికెట్లలో పేరు మార్పునకు సర్కారు అంగీకారం...



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) చిన్న వయసులో పెట్టిన పేర్లు ఆధునికంగా లేవని భావించి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా పేరు మార్చుకున్న వారికి హైకోర్టులో ఊరట లభించిందని తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు మార్చుకున్న పేర్లతో కొత్తగా ధ్రువపత్రాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు పేర్లు మార్చుకున్నప్పటికీ ఎస్ ఎస్ సీ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లలో పాత పేర్లు మార్చి కొత్త పేర్లు మార్చి కొత్తగా సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని నిషేధిస్తూ జారీ అయిన జీఓ నెంబర్ 1263 ని సవాలు చేస్తూ వి మధుసూదన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేస్తూ ఆ జీవో లోని సెక్షన్ (సి)రూల్1,2,3 లను కొట్టేయాలని కోరారు దీనిపై చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే జస్టిస్ జే శ్రీనివాస్ రావుల ధర్మాసనం విచారణ చేపట్టింది చట్టబద్ధంగా పేరు మార్చుకున్న తర్వాత కొత్త సర్టిఫికెట్లు జారీ చేయడానికి ఇబ్బంది ఏమిటని రాష్ట్ర ప్రభుత్వంను హైకోర్టు ప్రశ్నించింది ఈ సందర్భంగా 'జిగ్యా యాదవ్ వర్సెస్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉదాహరించింది రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది ఎస్ రాహుల్ రెడ్డి సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని తెలిపారు నిబంధనల ప్రకారం పాత పేరు మార్చి కొత్త సర్టిఫికెట్లు అందజేస్తామని హైకోర్టుకు నివేదించారని పాత పేరు మార్చుకున్న వారి సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ వివరించారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బృందం



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు తప్పకుండా కొనుగోలు పత్రాలను అందజేయాలని రాజపేట మండల వ్యవసాయ అధికారిణి పద్మజా తెలిపారు. రాజపేట మండలంలోని బొందుగుల, రాజపేట గ్రామ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తహసిల్దార్ దావెూదర్ ఇతర బృందంతో కలిసి సోమవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించారు. తేమశాతం నిర్ధారించే మిషన్ పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ధాన్యం తూకం చేసే మిషన్ సరిగా ఉందో లేదో ఆమె చెక్ చేశారు. ట్రక్ షీట్ తప్పకుండా ఇవ్వాలని, అందులో వివరాలు పూర్తిగా చేర్చాలని, బస్తా కి. 40. 600 గ్రా. ఉండాలని, బొందుగులలలో తాలు వేరు చేసే అవసరమైన విన్నోవింగ్ ఫాన్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అవసరమైన గన్ని సంచులు,సుతిలి ఇతర వస్తువులు తప్పకుండా ఉండేట్లుగా చూసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఏవో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలలో రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర పొందాలని ఇతరులకు దళారీలకు ధాన్యం విక్రయించవద్దని, మోసపోవద్దని ఏవో పద్మజ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, నాయబ్ తహసీల్దార్ వెంకటేశ్వర రెడ్డి, ఏఈఓ లు, ఇతర సిబ్బంది ఉన్నారు.

# జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న రాజపేట అధ్యక్షులు బీర్రు శ్రీనివాసులు.



ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం ఉండేలా చూడాలి : రాజపేట మండల అధ్యక్షులు బీర్రు శ్రీనివాసులు యాదాద్రి భువనగిరి/ రాజాపేట, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) : ఫోటో వీడియో గ్రాఫర్ల ఐక్యత, సహకారం లో జిల్లా అసోసియేషన్ కృషి వెలకట్టలేనిదని, సమస్యల పరిష్కారంలో కూడా, ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలకు పూర్తిస్థాయిలో కృషి చేయాలని రాజపేట మండల ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు బీర్రు శ్రీనివాసులు కోరారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫోటో వీడియో గ్రాఫర్ల వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందుల్లో కోరుకుపోతున్నాయని ప్రభుత్వం తరఫున చేయూతనిచ్చే విధంగా జిల్లా పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలంలోని పలువురు ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# టీటీడీ ట్రస్ట్ సభ్యులు మహేందర్ రెడ్డికి ఆత్మీయ సన్మానం...



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) ప్రముఖ పారిశ్రామికవేత్త జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రముఖ పుణ్య క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థాన ట్రస్ట్ సభ్యులుగా నియమితులైన శుభ సందర్భంలో మంగళవారం కోరుట్ల నియోజకవర్గ జనసేనా పార్టీ ఇంఛార్జి గంగం అజయ్ హైదరాబాద్ లోని వారి స్వగృహంలో శాలువాతో సన్మానించారు

# మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సేనాపతి రాజ్...

**-సేనాపతి రాజును సన్మానించిన మిత్రులు...**



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి నన్నపనేని సేనపతి రాజ్ ను మంగళవారం మిత్రులు పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల రంజిత్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గిన్నెల అశోక్ భీమనాతి శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు గుర్రాల ప్రవీణ్ బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్ శ్రీనివాస్ సాయి ప్రభాకర్ ఈరవేణి నర్సయ్య కొండన్న కలిగుట మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఓసి అందజేత...

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి నవంబర్ 05 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మెట్పల్లి పట్టణానికి చెందిన రాజేష్ కు మంజూరైన రెండు లక్షల రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కుని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కుల గణన లో మాతృభాషా గార్ బోలి రాయించుకోవాలి

**-రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్**



రాయపర్తి నంబర్ 5 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో గిరిజనులు అంతా తమ మాతృభాష అయిన గార్ బోలి అని రాయించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఈనెల 6 నుండి కుల గణన చేస్తుందని అందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న లంబాడి సోదరులు తండాలలో ప్రభుత్వ అధికారులు మన ఇంటికి వచ్చే సమయంలో లంబాడి మాతృభాష దగ్గర గార్ బోలి అని రాయించుకోవాలి అప్పుడే మన భాష రాజ్యాంగంలోని 8 షెడ్యూల్లోచేర్చాలని కోరారు. దేశంలో బంజారా సోదరులు గిరిజన సంఘాలతో కలిసి పోరాటం చేస్తున్నామని మాతృభాష గార్ బోలి అని కుల గణనలో రాస్తే గార్ బోలిని 8 షెడ్యూల్లో చేర్చడానికి సులువు అవుతుంది.తండాలలో కుల గణన చేయడానికి వచ్చే ప్రభుత్వ అధికారులు కులం కాలంలో ఎస్టీ లంబాడి అని, మాతృభాష గార్ బోలి అని రాసుకోవాలని కోరారు.గిరిజనులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేంద్ర రాథోడ్ పత్రికా విలేకరులు మీడియాతో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రధారణ మహెూత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులులి

నిజాంసాగర్, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ వాస్తవ్యులు బోట్ల రాములు - సవిత కుమారులైన బోట్ల అజయ్ కుమార్ ఆనంద్ ల నూతన వస్త్రధారణ మహెూత్సవం గోర్గల్ గ్రామ శివారులోని బీడీల మైసమ్మ అమ్మవారి ఆలయం వద్ద అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహెూత్సవానికి పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, స్థానిక నాయకులు గుర్రపు శ్రీనివాస్ గుర్రపు వెంకటేశం కార్యకర్తలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాణదాత కటుకం గణేష్ కు సన్మానం...



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ 10వ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న-2024 అవార్డును అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం భవనంలో శాలువాతో సన్మానించారు అనంతరం పలువురు పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం నేతలు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయ స్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు.

అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతోమంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం జిందం లక్ష్మీనారాయణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ సహాయ కార్యదర్శి కుమారస్వామి కోశాధికారి అందే రాజ్ కుమార్ జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పద్మశాలి నాయకులు గడ్డం మధు జిల్లా ధనుంజయ్ ముల్క ప్రసాద్ చెన్న విశ్వనాథం యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎక్కల్ దేవి గంగాధర్ పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు

# అసలైన అర్హులను గుర్తించడానికే సమగ్ర కుటుంబ సర్వే...

**-సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజల సహకరించాలి...**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి నవంబర్ 5 (వుదయం విలేఖరి) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అసలైన అర్హులకు అందించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపడుతోందని ఈ సర్వేకు ప్రజలందరూ సంపూర్ణంగా సహకరించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు మంగళవారం పాత్రికేయులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన ఇంటింటి సమగ్ర సర్వేకు సర్వం సిద్ధమైందన్నారు ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న సామాజిక విద్య ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు కుల గణన సమగ్ర సర్వే నిర్వహించనున్నారన్నారు గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో సమగ్ర సర్వే నిర్వహించకపోవడంతో అసలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపించారు ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి అసలైన అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు సర్వే కోసం ఇంటింటికి వచ్చే అధికారులు ఉద్యోగులు సిబ్బందికి ప్రజలందరూ సంపూర్ణంగా సహకరించి అడిగిన ప్రతి వివరాలను అందించాలని కోరారు అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడం జరుగుతుందన్నారు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం పేరిట అర్హులకు కాకుండా కేవలంతో పార్టీ నాయకులు కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను అందించారని విమర్శించారు తమ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రజలను గుర్తించి పేదలకు మాత్రమే ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు ఈ అవకాశాన్ని కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు పనులను వెంటనే నిలిపివేయాలి

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుర్వ విజయ్ కుమార్**



అలంపూర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): పచ్చటి పంటపొలాలు పండే తుంగభద్ర నది పరివాహక ప్రాంతం అయిన రాజోలి మండలం లోని పెద్ద ధన్వాడ గ్రామానికి కూత వేటు దూరంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఇథనాల్ కంపెనీ ద్వారా ఈ ప్రాంతంలో మొత్తం కలుషితం అవుతుందని, ఆ ఇథనాల్ కంపెనీ ని రద్దు చేయాలని 12 గ్రామాల ప్రజలు చేస్తున్న పోరాట ఉద్యమానికి ఈరోజు డాక్టర్ కురువ విజయ్ కుమార్ మంగళవారం ఇథనాల్ కంపెనీని నిర్మించబోయే ప్రదేశానికి బీఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య తో కలిసి వెళ్లి సందర్శించారు.

ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఆమోద యోగ్యమైన నిర్ణయాలు ఉన్నప్పుడు మాత్రమే ఎలాంటి కార్యక్రమం చేసిన విజయవంతం అవుతుంది.కానీ పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయబోయే ఇథనాల్ కంపెనీ మా ప్రాంతంలో అవసరం లేదు.దానివల్ల మా 12 గ్రామాల ప్రజలు తీవ్రమైన కాలుష్యం ద్వారా నష్టపోతున్నామని రైతులు, ప్రజలు ఆవేదనతో ఉద్యమాలు చేస్తున్న కంపెనీ వారు స్పందించకపోవడం చాలా దుర్మార్గం అని అన్నారు కంపెనీకీ ఆనుకుని ఉన్న పచ్చటి పొలాలను చూపిస్తూ చాలా వరకు కొన్ని వందల ఎకరాలు సాగుచేసే ఇలాంటి వ్యవసాయ భూముల్లో, ముక్యంగా గత ప్రభుత్వం దళితులకు 3ఎకరాలు పంపిణీ చేసిన 153 ఎకరాలు ఈ కంపెనీకి చుట్టూ ఉన్నాయి.ఈ కంపెనీ మొదలైతే ఆ కంపెనీ వల్ల వచ్చే కలుషితమైన వ్యర్థాల ద్వారా దళితుల భూములు ఎడారిగా మారి వారి జీవితానికి అన్యాయం జరగడమే కాకుండా తుంగభద్ర నది తీరం వెంబడి ఉన్న గ్రామాలకు ఆ కంపెనీ వల్ల వచ్చే కలుషితమైన వ్యర్థాలకు అలంపూర్ రైతుల వర ప్రధాయిని అయిన తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా సాగుచేసే వేల ఎకరాలు నీటి కాలుష్యం వల్ల ఏడారులుగా మరే అవకాశం ఉందని తెలిపారు. రాజోలి గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ద్వారా అందించే నీరు కలుషితం అవుతుందని ఇలాంటి ప్రజలకు హాని చేసే ఏ పరిశ్రమలు అయిన ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. పెద్ద ధన్వాడ గ్రామానికి పక్కనే ఉన్న ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్వగ్రామం అయిన చిన్నతాండ్రపాడు గ్రామానికి కుడా ఈ కంపెనీ వల్ల నష్టం ఉన్నందున సంపత్ కుమార్ స్పందించి ప్రభుత్వం తో మాట్లాడి కంపెనీ రద్దు చేయడానికి కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి తో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీని మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ.డి కే. అరుణ కుడా కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. రైతులు శాంతియుతంగా చేసే ఉద్యమాలకు ఖచ్చితంగా ఎవ్వరు అధైర్య పడకుండా చేసే పోరాటాలు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నిన్న గద్వాలలో రైతులు కలెక్టర్ ఆఫీస్ ముందు చేసిన ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ కుడా రైతులను కలసి మద్దత్తు తెలపడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వాలు రైతులకు అన్యాయం చేస్తే రైతుల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా బీఆర్ఎస్ పార్టీ, అండగా ఉంటుందని తెలిపారు.మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు దృష్టికి తీసుకువెళ్లి అవసరమైతే రైతుల పక్షాన ఉచితంగా ఎలాంటి పైసా ఖర్చు లేకుండా న్యాయపరంగా పోరాడడానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా కోర్టులకు వెళ్లి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు నారాయణ, అలెగ్జాండర్, చిన్నయ్య, భద్రయ్య, వెంకటేష్, మధు, ఈదన్న, శ్రీను, వీరన్న గౌడ్, మాణిక్య రెడ్డి, ,వెంకట్రాముడు, మధు, ఎల్లప్ప, పవన్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# హలో ఆటో చలో హైదరాబాద్ సభను జయప్రదం చేయండి

### -ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోట్ల శ్రీనివాస్



రాయపర్తి నవంబర్ 5( వుదయం ప్రతినిధి):మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సువలన ఆర్థికంగా నష్టపోయిన ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్లకు 10 లక్షల రూపాయలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోట్ల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీ బస్సు వలన నష్టపోయిన ఆటో డ్రైవర్లకు 15000 రూపాయలు ఇచ్చి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి.యాక్సిడెంట్ భీమాను పది లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలి.50 సంవత్సరాల నిండినఆటోడ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి. ప్రైవేటు ఫైనాన్షియల్ దోపిడిని అరికట్టాలి.ఓలా ,ఉబర్ ,రాపిడో .ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లను నిషేధించాలి.రాష్ట్రవ్యాప్తంగా జరుగు మహాధర్నాను జయప్రదం చేయుడానికి వేలాదిగా తరలి రావలసిందిగా బొట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు కొండ సదానందం, చందు లక్ష్మణ్,అయిత మహేందర్, కోరుపల్లి యాకయ్య, మైనుద్దీన్, పిట్ట రమేష్, రామంచి రమేష్, వెంకన్న, బత్తుల శివ బత్తుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేద ప్రజలకు ఇంటి స్థలాలను కేటాయించాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 05(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండలంలో భూమిలేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేద ప్రజలకు ఇంటి స్థలాలను కేటాయించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము మహాదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మహాదేవపూర్ తహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు మహాదేవపూర్ మండలంలో ఇంటి స్థలాలు లేక రెక్కడితే కానీ డొక్కాడని రోజు కూలి పని చేసుకుంటూఎంతోమంది నిరుపేదలు బయట కిరాయి ఉంటూ చాలి చాలని కూలి పని చేసుకుంటూ కుటుంబాలను పోయించుకోలేక చాలా దీనమైన పరిస్థులలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు అని నిరుపేద ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించి వారి కుటుంబలను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు లింగాల రామయ్య మేరుగు లక్ష్మణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 05(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితప్రకాష్ రెడ్డి సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గాండ్ల కుల సంఘం నాయకుడు మహాదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈనెల 7 తేదీ గురువారం కాటారం బి ఎల్ ఎం గార్డెన్ లో తెలంగాణరాష్ట్ర పార్టీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఆత్మీయ సన్మానం కార్యక్రమం రెడ్డి గాండ్ల (గాండ్ల) కుల సంఘం నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ. భూపాల్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు హాజరవుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి రెడ్డి గాండ్ల కుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు దానిలో భాగంగానే కరపత్ర ఆవిష్కరణ జరిగిందని తెలిపారు ఈ కార్యక్రంమంలో రెడ్డిగాండ్ల కుల సంఘం నాయకులు వేన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి. పోటు మల్లారెడ్డి, కేశవరెడ్డి, తోపాటు పలువురు పాల్గోనారు.

# రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, సూపర్వైజర్లకు రివ్యూ సమావేశం.....

### -కార్యక్రమంలో పాల్గొన్న మెటర్నల్ హెల్త్ న్యూట్రిషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యశోద .



యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): రాజాపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సూపర్ వైసర్స్ ,ఎంపీహెచ్ ఎ ,ఆశా కార్యకర్తలకు మెటర్నల్ హెల్త్ న్యూట్రిషన్ ప్రోగ్రాం అధికారి డా. యశోద మంగళవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ల యొక్క నమోదులు పెంచాలని, వారికి ఇచ్చే సేవలకై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,నార్మల్ డెలివరి లు పెంచాలని, పుట్టిన శిశువు దర్శించి అవసరమైన ప్రత్యేక సేవలు అందించాలని, హెచ్. బి. ఎన్.సి, హెచ్. బి. వై. సి. సేవలు మెరుగుపరిచాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని,ప్రతిరోజు సివియర్, మోడరేట్ అక్యూట్ మాల్ న్యూట్రిషన్ వారిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నార్మల్ కి వచ్చేలా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భరతకుమార్, హెచ్. ఈ. వసంత ,విజయలక్ష్మి, ఎం పి హెచ్ ఏ లు,ఆశాలు పాల్గొన్నారు.

# ప్రతినెల బీపీ, షుగర్ పరిక్షలు నిర్వహించాలి

### -ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యకిరణ్మయి



గద్వాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): జిల్లాలో ప్రతినెల 10వ తారీకు లోపు బీపీ షుగర్ పేషంట్లకు ఫాలోఅప్ నిర్వహించాలని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యకిరణ్మయి ఆదేశించారు. జోగులంబ గద్వాల జిల్లా జిల్లాలో ఉన్న ప్రతి బీపీ, షుగర్ పేషెంట్లకు ప్రతినెల 10వ తారీకు లోపు బీపీ షుగర్ ఉన్న వారి అందరికీ గ్రామాల యందు, పట్టణాల యందు ఆశా కార్యకర్తల సహాయంతో వారిని పిలిపించి బీపి, షుగర్ పరీక్షించిన తర్వాతే హెల్త్ సిబ్బంది నెల మందులు ఇచ్చి ఫాలో నిర్వహించాలని తెలిపారు. ఆన్లైన్ ఆఫ్ లైన్ ఎంట్రీ చేయాలని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లయందు పనిచేస్తున్న ఎమ్ ఎల్ హెచ్ పి, బి ఏ ఎమ్ ఎస్ డాక్టర్లకు సూచించారు. ఇటి విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, ట్రీట్మెంట్ లో ఉన్నవారు ప్రైవేట్ వారైనా సరే వారి యొక్క పారామీటర్స్ చెక్ చేయాలని తెలిపారు. గవర్నమెంట్ లో ఉన్న వారికి మందులు ఇవ్వాలని తెలిపారు. జిల్లా నందు అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని, కాంబినేషన్ మందులు కూడా ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# నిరుపేదప్రజలకు చేయూత ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):మండలం జింకురాం తండా కు చెందిన బాధావత్ మంగ్య నాయక్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా నిరుపేద కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఉద్దేశంతో నేనున్నానని భరోసా కలుపుతూ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాజావత్ మంగ్య నాయక్ కుటుంబ సభ్యులు రుణపడి ఉంటారని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ నాయక్ రాథోడ్ మీడియాతో తెలియజేశారు. ఆ కుటుంబానికి మాజీ సర్పంచ్ గూగుల్ సుందర్ నాయక్ , భాను ధూమ్ సింగ్ నాయక్ చేతుల మీదుగా నిత్య అవసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్ మహమ్మద్ యూసుఫ్, గూగుల్ జగన్, బిక్య, అనిల్, సురేష్ ,సోములు టీ క్యా ,నరసింహ ,తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో వాడే ఉప్పులో అయోడిన్ ఉండాలి

### -జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్



గద్వాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని ఎన్ ఐడిడిసిపి ప్రోగ్రాంలో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించిన గద్వాల ఎమ్ సి హెచ్ సెంటర్ టౌన్లో వివిధ వార్డ్ లయందు సన్న ఉప్పును, లావు ఉప్పును ఇంటి నుండి షాప్ ల యందు, హాస్టల్స్ నందు కలెక్షన్ చేసి ఉప్పు నందు అయోడిన్ పరీక్ష కొరకై 20 గ్రాములు ఉండేటట్టు చెక్ చేసి స్టేట్ కు పరీక్షల నిమిత్తమై జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్ పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి నెల నెల ఉప్పు నందు ఉన్న అయోడిన్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అయోడిన్ ఉప్పు శక్తి, మేధస్సు రక్షణకు ఉపయోగపడుతుందని, గర్భస్రావాలు, మృత శిశు జననం, మరగుజ్జ తనాన్ని నివారించవచ్చునని, పిల్లల ఎదుగుదలకు, చురుకుతనం, జ్ఞాపకశక్తికలిగి ఉంటారని, గాయిటర్ వ్యాధి నుండి రక్షింపబడునని తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఏ ఐ సి సి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్



అలంపూర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏ ఐ సి సి. కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ మంగళవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముఖ్యమంత్రితో అలంపూర్, వడ్డేపల్లి, అయిజ మున్సిపాలిటీల అభివృద్ధికై సమావేశం నిర్వహించారు. అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మున్సిపల్ కమిషనర్ లేకపోవడం వలన కొంత జరగాల్సిన అభివృద్ధి పనులకు ఇబ్బంది ఏర్పడిన విషయాన్ని, అలాగే మునిసిపాలిటీల అభివృద్ధి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి విషయాన్ని విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ యొక్క మున్సిపాలిటీ పరిధిలకు కమిషనర్లు తొందరలో విధులకు హాజరవుతారని తెలిపారు. అలాగే మీ యొక్క మున్సిపాలిటీ అభివృద్ధి కై నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత రామ కృష్ణారెడ్డి, శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ సభ్యుడు రామాపురం జగన్ గౌడ్, తదితరులు పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

# పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్సీగా పోటీ చేస్తా...

### -కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ అరవింద్ కు వినతి పత్రం సమర్పణ...
### -భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే పోటీ చేయుటకు సిద్ధంగా ఉన్నానని కావున నిజామాబాద్ అదిలాబాద్ మీద కరీంనగర్ పట్టణ ఎమ్మెల్సీకి తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో రుద్ర శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర టీఆర్పీఎస్ అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ గౌరవాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బాలరాజ్ శ్రీనివాస్ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు పలువురు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విధ్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలి

### -చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం కౌన్సిలర్ రాజేష్ కుమార్



వనపర్తి నవంబర్ 05(వుదయం ప్రతినిధి): వీపనగండ్ల మండల కేంద్రంలోని మంగళవారం కస్తూర్బా గాంధీ పాఠశాల నందు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధ్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని లక్ష్య సాధనకు ప్రణాళిక ప్రకారం చదువుకుని మంచి ఉద్యోగం సాధించి ఉన్నంతగా జీవించాలని అందుకు ప్రభుత్వము ఎన్నో రకాల అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం పెట్టుకోవాలని తెలపడం జరిగిందని ఆమె సూచించారు. అదే విధంగా బాలికల సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని ఇతరులు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 1098,100 టోల్ ఫ్రీ నెంబర్ లకు సమాచారం అందించి రక్షణ పొందవచ్చని ఎస్సై తెలియజేశారు. ప్రస్తుత కాలంలో స్మార్ట్ ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగినందున తెలియని ఆప్స్ డౌన్లోడ్ చేయవద్దని, తెలియని వాటిని చూడటం వలన ఆర్థిక, వ్యక్తిగత సమాచారం సంభందిత నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం రాజేష్ కుమార్ కౌన్సిలర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో భాగంగా 18 సంవత్సరాలు నిండకముందు అమ్మాయికి 21 వ సంవత్సరాలు నిండకముందు అబ్బాయికి వివాహం చేయడం వల్ల వారి శరీరంలో వచ్చే మార్పులపై వారి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా జీవితంలో స్థిరపడడానికి బాల్యవివాహాలు అనేది అడ్డంకిగా మారుతుందనన్నారు. బాలికల ఎదుగుదలకు వారి ఆరోగ్యం దృష్ట్యా బాలవివాహాలనేది అవరోధం. దానితోపాటు బాల్యవివాహాలు బాలికలకు జరగడం వల్ల వాళ్ళ శారీరక వృద్ధితో పాటు, భవిష్యత్తులో వచ్చే అవకాశాలను కోల్పోతారని తెలిపారు. బాల బాలికలు సహాయం అవసరం అయిన వారు1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ అరుణ, ఉపాధ్యాయురాలు మమత, పారిజాత, మాధవి, రాధిక, జ్యోతి, విద్యార్థులు దీక్షిత, సంఘిత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ హయాంలో ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ కుటుంబ దుస్థితికి మీరే కారణం...

### -ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నిరదీసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామ సర్పంచ్ కుటుంబ దీన పరిస్థితికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈసందర్భంగా జువ్వాడ కృష్ణారావు స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో మూలా రాంపూర్ గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ సుంచు సంతోష్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని అప్పులు చేసి మరీ గ్రామాభివృద్ధి చేసి అప్పటి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న విషయం యావత్ ప్రజలందరికీ తెలుసునన్నారు.

ప్రెసిడెంట్లు మాత్రమే ఇచ్చి బిల్లులు ఇప్పించకుండా చేతులు దులుపుకున్న అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు మీరు చెల్లించని పెండింగ్ ఇప్పుడు చెల్లించాలంటూ మాజీ సర్పంచులతో కలిసి పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలు చేయడం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవివేకానికి నిదర్శనమని ప్రజలు అంత గమనిస్తున్నారని తగిన సమయంలో కర్ర కాల్చి వాత పెడతారని జువ్వాడి కృష్ణారావు అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఏ సర్పంచి బిల్లులు పెండింగ్లో ఉన్నాయో ఒకసారి చెప్పే ధైర్యం ఉందా సంజయ్ నీకు అని సూటిగా ప్రశ్నించారు త్వరలోనే మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా జువ్వాడ కృష్ణారావు గుర్తు చేశారు

# వైశ్య సంఘు కార్తీక మాస వనభోజనాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు.



పరకాల నవంబర్ 5 (వుదయం ప్రతినిధి ):పరకాల నియోజకవర్గం పరకాల మండల ఆర్యవైశ్య సంఘం మరియు యువజన సంఘం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ మరియు అవోపా వారు ఘనంగా నిర్వహించిన కార్తిక మాస వనభోజన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సూర్యదేవర సదానందం ప్రధాన కార్యదర్శి తోట రవీందర్ కోశాధికారి దేవ సతీష్, ఎర్ర రామన్న. పరకాల పట్టణ అధ్యక్షులు మార్తా బిక్షపత ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి 21 వార్డ్ కౌన్సిలర్ జయంత్ లాల్ రాజభద్రయ్య, దగ్గు విజేందర్ , హనంకొండ జిల్లా ఎస్టీ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, శారద ,గణేష్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆర్యవైశ్య సంఘ పెద్దలు కాళీ ప్రసాద్ రావు ని శాలువాతో సత్కరించారు.

# వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదు

### -అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు



వనపర్తి నవంబర్ 05(వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు మరోసారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎఫ్ఏక్యూ నిబంధనలు పాటించాలని, గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం చేయకూడదని ఆదేశించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టార్పాలిన్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి పీపీసీ దగ్గర అన్ని వివరాలతో బ్యానర్ ఏర్పాటు చేయాలన్నారు. బుధవారానికి అన్ని పీపీసీ లను ప్రారంభించాలని ఆదేశించారు. సన్నాలకు, దొడ్డు వడ్ల బస్తాలపై ప్రత్యేకమైన మార్కింగ్ ఉంటుందని అది పక్కాగా వేయాలన్నారు. ప్రతి చిన్న సమాచారాన్ని, ఎప్పటికప్పుడు వెబ్సైటులో ఎంట్రీ చేయాలని సూచించారు.

రైతులు వడ్లు పీపీసీ కి తెచ్చిన తర్వాత టోకెన్స్ ఇచ్చి వాటి ఆధారంగా బరువు కొలిచేందుకు చర్యలు తీసుకోవలన్నారు. రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు సమగ్రంగా గైడ్ చేయాలని సూచించారు. సన్నాలకి తేమ శాతం 14 మించకూడదని, పక్కాగా చెక్ చేయాలని చెప్పారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత టాబ్ ఎంట్రీ చేసి, ట్రక్ షీట్ పూర్తి చేయడంతో పాటు, ఒపీఎంఎస్ లో ఎంట్రీ చేయాలన్నారు. ఎక్కడైనా పీపీసీ లలో సరిగ్గా నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. అదేవిధంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కంప్లైంట్స్ రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, సివిల్ సప్లై అధికారి విశ్వనాధ్, ఏపీఎం లు, ఐకేపీ కేంద్రాల ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



పెద్దవంగర, నవంబర్ 5(వుదయం ప్రతినిధి ): ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్, ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 226 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని చెప్పారు. నాణ్యతా ప్రామాణాలు పాటించాలని, శుద్ధి చేసిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకు రావాలని అన్నారు. 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాలన్నారు. కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తోందన్నారు. పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లను వెంట తెచ్చుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేయగానే వెంటనే ఆన్లైన్ పూర్తి చేసి, రైతుల ఖాతాలో నగదు జమ చేసే ప్రయత్నం చేయాలన్నారు. కొనుగోలు నిర్వాహకులు కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్రాల్లో అవకతవకలు చోటు చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, పిల్లలకు అందిస్తున్న పోషక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్యామ్, మ్యామ్, పిల్లల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఘ కార్యక్రమంలో డీఆర్డీవో మధుసూదన్ రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఏపీఎం రమణాచారి, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి, పీఏసీఎస్ సీఈవో మురళీ, సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనలో బీసీలు పాల్గొనాలి

## ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
## – బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ



హనుమకొండ, నవంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కుల గణనలో బీసీలు పాల్గొనాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం పాత్రికేయుల సమావేశం జరిగింది. బైరి రవికృష్ణ మాట్లాడుతూ నవంబర్ 6 నుండి 21 వరకు తెలంగాణ రాష్టం సర్కార్ నిర్వహిస్తున్న సమగ్ర కులగణనలో బీసీలంత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు . బీసీలకు రిజర్వేషన్ల పై ప్రత్యేక కమిషన్ నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అనిపేర్కొన్నారు.కుల గణనలో బీసీలంతా ఎలాంటి సందేహాలకు, అపోహలకు తావు లేకుండా స్వచ్ఛందంగా పాల్గొని అధికారులు అడిగే దాదాపు 75 ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలని అన్నారు.ముఖ్యంగా ప్రతి ఒక్కరు మీ యొక్క కులం, ఉపకులం వివరాలను కచ్చితంగా తెలియజేయ్యాలని పిలుపునిచ్చారు. అలాగే కులగణన సర్వే ఒక నెలలో పూర్తి అయ్యిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ నాయకురాలు మాధం పద్మజ దేవి, మాదిశెట్టి అరుంధతి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసగాని అశోక్ గౌడ్, పంజాల మధు, దాడి రమేష్ యాదవ్, కాశెట్టి రాజేష్, గూడురు బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చెయ్యాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు (అధికార ప్రతినిధి)వజ్జ సారయ్య**
**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలి.**



కొత్తగూడ నవంబర్ 05(వుదయం ప్రతినిధి ):ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య పిలుపునిచ్చారు.పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు నేటి నుండి జరబోయే సమగ్ర కుటుంబ సర్వే (కుల గణన ) కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు , మాజీ సర్పంచులు , వార్డ్ మెంబర్లు, మాజీ చైర్మన్లు , సింగిల్ విండో డైరెక్టర్లు , గ్రామ కమిటీ అధ్యక్షులు , అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, యువజన నాయకులు , మహిళా నాయకురాళ్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ మీ గ్రామాలలో జరిగే సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ నేటి నుంచి ప్రారంభమయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే లో కాంగ్రెస్ శ్రేణులు తప్పకుండా పాల్గొని అధికారులతో సహాయక చర్యలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన అనేది ప్రజల స్థితిగతుల పై మెగా హెల్త్ చెకప్, సామాజిక ఆర్థిక, కుల సర్వేతో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత అందించాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్, 10 లక్షలు వరకు ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల కరెంట్ బిల్,ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వం విద్యార్థులకు డైట్ ఛార్జ్ లు పెంచిన విషయం ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ నాయకులను కోరారు.

# బదిలీ పై వెళ్లిన ఎమ్ఇఓ కు ఘన సన్మానం.

## –ఉపాధ్యాయ సంఘ నేతలు



బయ్యారం,వుదయం ప్రతినిధి,నవంబర్ 5.బయ్యారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల బయ్యారం మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారి పి.దేవేంద్ర చారి అధ్యక్షతన మంగళవారం బయ్యారం మండలంలో ఎంఈఓ గా సుదీర్ఘకాలం పాటు పనిచేసి, బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లిన భూక్య పూల్ చంద్ కు టీఎస్ టిటిఎఫ్ ,యుటిఎఫ్,పిఆర్టియు,టిపిటిఎఫ్,టిటిఎఫ్,ఏ టిఎఫ్,టిఎస్ సిపిఈయు సంఘాల మండల జిల్లా నాయకులు,మండల కాంప్లెక్స్ హెచ్.ఎమ్ లు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఎం ఆర్ సి బృందం ఘనంగా పూల్చంద్ ను పూలదండలతో, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు మాట్లాడుతూ మండలంలో మహబూబాబాద్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో సుదీర్ఘకాలం పాటు మండల విద్యాశాఖ అధికారిగా సేవలందించారు. విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.వారిని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు కూడా ఆదర్శప్రాయంతో విద్యాభివృద్ధిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బద్రు నాయక్, బాలునాయక్ ,రూప్లా నాయక్, లింగ్యా నాయక్ ,రాంజీ నాయక్ ,కిషన్ నాయక్ మోహన్ నాయక్ ,రవీందర్ నాయక్ , వెంకన్న,ఉప్పలయ్య గారు గాయత్రి , గీతపల్లి కృష్ణ ,కల్తీ భాస్కర్, భవసింగ్ నాయక్ పాఠశాల,ప్రధానోపాధ్యాయులు లింగరాజు,లక్ష్మణ్ నాయక్ కోటయ్య,శ్రీనివాస్ వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయ బృందం,ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : నవంబర్ వుదయం ప్రతినిధి : మండలం లోని మంచిరోనిమామిళ్ల గ్రామం తుమ్మల సత్తిరెడ్డి అంత్యక్రియల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం మరణించిన పుల్లెల భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ ఎంపిటిసిలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, శాగర్ల పరమేష్ యాదవ్, గుంటి శ్రీశైలం యాదవ్, భాస్కర్ నాయక్, బబ్బూరి ఓంకార్, ఎండి యాకూబ్ మాడోత్ శ్రీనివాస్, ఓర్సు బిక్షపతి, గడ్డమీద యాదగిరి, రాసాల ఐలేష్ యాదవ్, పుల్లెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పరకాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు

## కొయ్యాడ శ్రీనివాస్.



పరకాల నవంబర్ 5 (వుదయం ప్రతీనిది): పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని 9వ డివిజన్ అధ్యక్షుడు 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ దార్న వేణుగోపాల్ అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలో, రాష్టంలో అందరికి, సామాజిక న్యాయం,

విద్య,వైద్యం అందాలనే లక్ష్యంతో చేపట్టబోతున్న కుల జన గణన కార్యక్రమ అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిగా వచ్చిన పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ మాట్లాడుతు కుల జన గణన కార్యక్రమం అనేది రాహుల్ గాంధీ సంకల్పం అని, ఇది చరిత్రలో నిలిచి పోయే ఓ మహోత్తర కార్యక్రమం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, వార్డు ప్రజలకు దిశా నిర్దేశం చేసి,సర్వే అధికారులకు ఎలా సహకరిచాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ల చిన్ని,మరియు 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలదండి సురేష్,సుకనపల్లి ఉప్పలయ్య,మోతె సారంగాపాణి, పోశాల ప్రభాకర్,సామంతుల భిక్షపతి, మంత్రి శ్యామ్,సిలువేరు చిరంజీవి,మొలుగురి శ్రీనివాన్,గోరంటల వెంకటరాజం, సబ్బాని సమ్మయ్య,కె.శ్రీనివాన్,పి.రామకృష్ణ, ఓ.శ్రీకాంత్,దొగ్గెలా శ్రవణ్,సందీప్,రవీందర్, మార్క రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం చేశాడని మహిళా ఆత్మహత్యాయత్నం



లక్షెట్టిపేట నవంబర్ 5:( వుదయం ప్రతినిధి):బెల్లంపల్లి మండలం పెరికపల్లె కు చెందిన పనాస మమత ను సూరారం గ్రామానికి చెందిన బిల్ల రమేష్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో తనను మోసం చేశాడని మంగళవారం ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో బైఠాయించి ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేశారు. పెళ్లి అయిన ఆమెను భర్త వేధిస్తుండగా విడాకులిచ్చిందకు కోర్టులో కేసు వేశానన్నారు. రమేష్ తనను అన్ని రకాలుగా వాడుకున్నాడని అన్నారు. అతని కోసం వస్తే ఇప్పుడు వద్దంటున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. గత రెండు రోజుల క్రితం వేరే అమ్మాయితో నిశ్చితార్థం చేసుకుని విషయం తెలపకుండా మోసం చేస్తున్నాడని అన్నారు. అయినప్పటికి తనతో ఉండాలని నిర్ణయించుకుంటే అవసరం లేదంటూ వేధిస్తున్నాడని తెలిపింది.

2 రోజుల క్రితం పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరగా వారు ఇక్కడ కాదు. బెల్లంపల్లిలో కంప్లైంట్ చేయాలన్నారని తెలిపారు. బిళ్ళ రమేష్ తో వివాహం జరిగితే గాని వెళ్ళనని ఇంటి ముందు క్రిమిసంహారక మందుతో బైఠాయించి ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తే సహించేది లేదు

## – మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి ),డోర్నకల్,కాంగ్రెస్ పార్టీలో విలువలు ఉన్నవి కాబట్టే డోర్నకల్ అసెంబ్లీ జనరల్ స్థానంలో ఎస్టీలను గుర్తించి రెడ్యా నాయక్ కు నాలుగు సార్లు ఎమ్మెల్యే టికెట్,మంత్రి పదవి, మరియు ఎంపీ సీటు ఇచ్చిందని కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా తెలియజేశారు.ఆనాడు అదే కాంగ్రెస్ పార్టీ టికెటు నూకల నరేష్ రెడ్డి వచ్చేది ఉంటే ఎమ్మెల్యేగా నరేష్ రెడ్డి చూసేవాళ్లం.కాంగ్రెస్ పార్టీలో విలువలు ఉన్నవి కాబట్టే ఒక బీసీ నాయకుడికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలను అప్పజెప్పినారు.కాంగ్రెస్ పార్టీలోనే అందరూ పదవులు పొందిన వారే.ఇప్పుడు టిఆర్ఎస్ లో పదవులు పొంది కాంగ్రెస్ పార్టీని విమర్శించడం ఇది ఎంత మాత్రం సమంజసము. కాంగ్రెస్ పార్టీ మీద విలువలు ఉన్నవి కాబట్టే ఈ డోర్నకల్ ప్రజలు 53000 పై చిలుకు ఓట్లతో కాంగ్రెస్ పార్టీ నీ ఆదరించి నమ్మకముతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించినారు.. దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీ విలువ ఏంటిదో మీకు అర్థమైంది అని అనుకుంటా... రెండోసారి డాక్టర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి విజయ డంకా మోగిస్తుంది.కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ గల కార్యకర్తలు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీలో విలువలు ఉన్నవి కాబట్టే దేశంలో ఉన్న అన్ని మతాలను అన్ని కులాలను కాంగ్రెస్ పార్టీ యొక్క కుటుంబ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తున్నది.బిఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తూ తప్పుడు వార్తలు వ్రాసితే సహించేది లేదు. బీఆర్ఎస్ పార్టీలో సోషల్ మీడియా, మండల అధ్యక్షుడు కార్యదర్శుల కొనసాగారు.. కాంగ్రెస్ పార్టీ మీద విషం చిమ్ముతున్నారు.. వాస్తవాలు అవాస్తవాలు తెలుసుకొని రాయాలి..



# ఎస్సారెస్పీ కెనాల్ అక్రమంగా మొరాం తవ్వుతున్న జెసిపి పై కేసు నమోదు

## ఎస్సై కొంగ శ్రావణ్ కుమార్



రాయపర్తి నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): మండలం మైలారం, జయరామ్ తండా శివారులో ఎస్సారెస్పీ కెనాల్ మొరం ను జెసిపి సహాయంతో తరలిస్తుండగా ఎస్ ఆర్ ఎస్ పి ఎ ఈ రాజేష్ కెనాల్ ని పరిశీలనలో భాగంగా జయరాం తండాను సందర్శిస్తుండగా అక్కడ అక్రమంగా జెసిపి సహాయంతో ట్రాక్టర్ల మొరం నింపి తరలిస్తుండగా పట్టుకొని స్థానిక ఎస్సై కొంగ శ్రావణ్ కుమార్ ఫిర్యాదు చేసి జెసిపి పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై తెలిపారు.

## ఉచిత కంటి శిబిరానికి స్పందన



కాగజ్ నగర్, నవంబర్ 5,(వుదయం ప్రతినిధి) :పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిజెపి కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు 28 మంది హాజరు కాగా వారిలో 11 మందికి శస్త్రచికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు..

## పెద్దపల్లి సివిల్ సప్లై అధికారుల తనిఖీలు: ఆధారాలు ఏమీ లభ్యం కాలేదు.





పెద్దపెల్లి జిల్లా ,నవంబర్05(వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ఖాన్ పేట, మంగపేట, కూనారం ప్రాంతాల్లో సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రేషన్ చౌకదారులకు రిజిస్టర్ మెయింటేన్ చేయాలని నిబంధనలపై ఉల్లంఘన జరిగినట్లయితే, ప్రభుత్వ చర్యలు తప్పవని ఆదేశించారు. ఈ తనిఖీలలో సివిల్ సప్లై అధికారులతో పాటు ఆర్ఐ రాజేందర్ పాల్గొన్నారు.
అనుమానాస్పద ప్రాంతాలు, నిల్వలు పరిశీలించగా ఎక్కడా అక్రమాలు లభించలేదని వారు వెల్లడించారు. అటువంటి తనిఖీలు ప్రజల శ్రేయస్సు మరియు ప్రభుత్వ నిబంధనల పరిరక్షణలో అవసరమని, నిరంతర తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకురావాలి

- దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, కమిషనర్ డిఎస్. చౌహన్
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





నల్లగొండ నవంబర్ 05(వుదయం ప్రతినిధి): ఈ వాన కాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్మేందుకు రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ఎలాంటి సందేహం లేకుండా తీసుకురావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ,కమిషనర్ డిఎస్. చౌహన్ కోరారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, తాలు, తరుగు, తేమ వంటివి లేకుండా తెస్తే తక్షణమే కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయడమే కాకుండా మూడు, నాలుగు రోజుల్లో ధాన్యం అమ్మిన డబ్బులు సైతం జమ చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 143 మెట్రిక్ టన్నుల దాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల సన్నదానం రానుందని ,తెలంగాణ సన్నధాన్యానికి ఇంటర్నేషనల్ మార్కెట్ ఉందని, తెలంగాణ బియ్యానికి ఒక బ్రాండ్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం నల్గొండ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు, ముఖ్యంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం సన్నబియాన్ని తినేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యాన్ని సరఫరా చేయాలని నిర్ణయించిందని, ఇందులో భాగంగానే సన్న రకాలపై 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల 80 లక్షల మంది రేషన్ కార్డులు ఉన్న ప్రజలకు సన్నబియ్యం సప్లై చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ,ఇలాంటి విధానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా గతంలో లేదని తెలిపారు .ఇందుకోసం అధికారులు ,సెంటర్ల ఇన్చార్జిలు అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, ఇందుకు మిల్లర్లు, రైతులు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానం విజయవంతమైనప్పుడే రైతులు, ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోష పడతారని తెలిపారు. రాష్ట్రంలో పండించిన సన్నవడ్లు రాష్ట్ర వినియోగాలకు ఉపయోగిస్తామని, మొత్తం 36 లక్షల టన్నుల సన్న ధాన్యం రాష్ట్ర ప్రజలకు అవసరమని, మనం పండిస్తున్న 80 లక్షల మెట్రిక్ టన్నులలో కనీసం 50 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చినా రాష్ట్ర అవసరాలు తీరుతాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతున్నదని, రైతులకు చెల్లింపులు సైతం వెంటనే చేస్తున్నామని, అందువల్ల రైతులు దళారీల మాటలు నమ్మి మోసపోయి ప్రైవేటు వ్యక్తులకు దాన్యం అమ్మవద్దని కోరారు. రాష్ట్రంలో 7000 కేంద్రాలు ఉన్నాయని, సన్న, దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. నల్గొండ జిల్లాలో మొత్తం 340 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ఇందులో 80 సన్న ధాన్యం కోసం ప్రారంభించడం జరిగిందని ,ఇప్పటివరకు 15,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేయడం జరిగిందని, ఈ నెలలోనే ఎక్కువగా ధాన్యం వస్తుందని, రైతులు ధాన్యానికి సంబంధించి ఏవైనా సందేహాలు, అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని ఆయన వెల్లడించారు. రైతులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని, ఎక్కడైనా తూకంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .నల్గొండ జిల్లాలో 10 అడ్వాన్స్డ్ క్లీనర్లు, డ్రయర్లు ఏర్పాటు చేయమని తెలిపామని. రాష్ట్రవ్యాప్తంగా 100 హై స్పీడ్ డ్రయర్లు సైతం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రైస్ కు ఒక బ్రాండ్ తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ధరించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం హరీష్, ఆర్ డి ఓ రెడ్డి, డి సి ఓ పత్య నాయక్ , పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం రాజు ,తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రైతులతో ముఖాముఖి మాట్లాడి ఎన్ని రోజుల క్రితం ధాన్యం తెచ్చారని......? ఎంత తెచ్చారని.......?తేమ శాతం ఎలా ఉందని అడగడమే కాకుండా తనిఖీ చేశారు.

## పోలీసు తనిఖీలు..



మేట్ పల్లి నవంబర్ 05 (వుదయం విలేఖరి) జగిత్యాల జిల్లా సుపరేండెంట్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పి ఉమా మహేశ్వరరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్ రెడ్డి మంగళవారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. గంజాయి నాటుసారా మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించారు ప్రధాన రోడ్డు మార్గాలు ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు ట్రిపుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ తనిఖీల్లో సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సైలు చిరంజీవి అనిల్ కిరణ్ రాజు

## సిఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య, ఈరసరపు యాదగిరి గౌడ్



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ లో గల ముఖ్యమంత్రి స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 8 వ తేదీన యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గనికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

## అర్హత గల వికలాంగులకు సర్టిఫికెట్ రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు




గద్వాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హత గల వికలాంగులకు సర్టిఫికెట్ కొత్తవి, రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంప్ ఈ నెల మొత్తం ప్రతి మంగళ, బుధ, శుక్ర వారాలలో నిర్వహిస్తున్నట్లు అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి తీసుకోవడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ హాస్పిటల్ నందు హాజరు కావాలని, హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంప్ లు ఈనెల 12, 19, 26 తేదీన శారీరక వికలత్వం, కంటి వికలత్వం గల వారికి 13, 20, 27 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి 7, 14, 21, 28 తేదీలలో శారీరక మానసిక, చెవిటి, మూగ వికలత్వం వారికి 8, 22, 29 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం గలవారికి క్యాంపులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# పులి దాడిలో మృతి చెందిన ఆవులకు పరిహారం



లక్షెట్టిపేట నవంబర్ 5: (వుదయం ప్రతినిధి):అటవీ శాఖ చరిత్రలోనే పెద్దపులి,చిరుత పులి దాడిలో మృతి చెందిన ఆవులకు 24 గంటల లోపే సాయాన్ని అందించి అటవీ శాఖ అండగా ఉంటామని తెలియజెప్పారు.. ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని గొండుగూడెంకు చెందిన రైతు కు చెందిన మూడు ఆవులు ఆదివారం సాయంత్రం లక్షెట్టిపేట రేంజ్ లోని మేడారం సెక్షన్ పరిధిలో మేతకు వెళ్లగా మూడు ఆవులపై పెద్దపులి,చిరుతలు దాడి చేసాయి.. ఈ దాడిలో మూడు ఆవులు మృతి చెందాయి.. ఈ విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఓ లక్షెట్టిపేట్ సుభాష్ ,ముత్యంపల్లి సెక్షన్ డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, పశు వైద్యాధికారి తిరుపతి పంచనామా నిర్వహించి, వాటి విలువ రూ.. 39 వేలు నిర్ణయించగా ఎఫ్ డి ఓ మంచిర్యాల , డీఎస్ఓ మంచిర్యాల, ఎఫ్ డి పి టి కవ్వాల్ సూచన మేరకు బాధిత రైతు చిత్రు కి 33000/ - రూపాయల పరిహార చెక్కు ను అందజేసారు.

.ఎవరైనా రైతులు ఆవులు పులి దాడిలో మృతి చెందితే తమకు సమాచారం అందిస్తే సహాయం అందిస్తామని చెప్పారు. అటవీ ప్రాంతంలో చిరుత పులి, పులులకు హాని కలగకుండా ఉండాలని కోరారు..వేటాడానికీ ప్రయత్నాలు చేయకూడదని హెచ్చరించారు.అటవీ ప్రాంతంలో మనుషులు ఎవరు కూడా వెళ్లొద్దని పులి కి సంబంధించిన సమాచారం ఉంటే సంబంధిత అటవీ అధికారులకి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడారం ఎస్ ఎస్ ఓ అహ్మద్ అలీ, ఎఫ్ బి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు పనులను వెంటనే నిలిపివేయాలి

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుర్వ విజయ్ కుమార్**
**బిఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య**



అలంపూర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) పచ్చటి పంటపొలాలు పండే తుంగభద్ర నది పరివాహక ప్రాంతం అయిన రాజోలి మండలం లోని పెద్ద ధన్వాడ గ్రామానికి కూత వేటు దూరంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఇథనాల్ కంపెనీ ద్వారా ఈ ప్రాంతంలో మొత్తం కలుషితం అవుతుందని, ఆ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని 12 గ్రామాల ప్రజలు చేస్తున్న పోరాట ఉద్యమానికి డాక్టర్ కురువ విజయ్ కుమార్ మంగళవారం ఇథనాల్ కంపెనీని నిర్మించబోయే ప్రదేశానికి బీఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య తో కలిసి వెళ్లి సందర్శించారు. ఈ సందర్బంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఆమోద యోగ్యమైన నిర్ణయాలు ఉన్నప్పుడు మాత్రమే ఎలాంటి కార్యక్రమం చేసిన విజయవంతం అవుతుంది. కానీ పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయబోయే ఇథనాల్ కంపెనీ మా ప్రాంతంలో అవసరం లేదు. దానివల్ల మా 12 గ్రామాల ప్రజలు తీవ్రమైన కాలుష్యం ద్వారా నష్టపోతున్నామని రైతులు, ప్రజలు ఆవేదనతో ఉద్యమాలు చేస్తున్న కంపెనీ వారు స్పందించకపోవడం చాలా దుర్మార్గం అని అన్నారు కంపెనీకీ ఆనుకుని ఉన్న పచ్చటి పొలాలను చూపిస్తూ చాలా వరకు కొన్ని వందల ఎకరాలు సాగుచేసే ఇలాంటి వ్యవసాయ భూముల్లో, ముఖ్యంగా గత ప్రభుత్వం దళితులకు 3ఎకరాలు పంపిణీ చేసిన 153 ఎకరాలు ఈ కంపెనీకి చుట్టూ ఉన్నాయి.
ఈ కంపెనీ మొదలైతే ఆ కంపెనీ వల్ల వచ్చే కలుషితమైన వ్యర్థాల ద్వారా దళితుల భూములు ఎడారిగా మారి వారి జీవితానికి అన్యాయం జరగడమే కాకుండా తుంగభద్ర నది తీరం వెంబడి ఉన్న గ్రామాలకు ఆ కంపెనీ వల్ల వచ్చే కలుషితమైన వ్యర్థాలకు అలంపూర్ రైతుల వర ప్రధాయిని అయిన తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా సాగుచేసే వేల ఎకరాలు నీటి కాలుష్యం వల్ల ఏడారులుగా మరే అవకాశం ఉందని తెలిపారు. రాజోలి గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ద్వారా అందించే నీరు కలుషితం అవుతుందని ఇలాంటి ప్రజలకు హాని చేసే ఏ పరిశ్రమలు అయిన ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. పెద్ద ధన్వాడ గ్రామానికి పక్కనే ఉన్న ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్వగ్రామం అయిన చిన్నతాండ్రపాడు గ్రామానికి కూడా ఈ కంపెనీ వల్ల నష్టం ఉన్నందున సంపత్ కుమార్ స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి కంపెనీ రద్దు చేయడానికి కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుమతితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీని మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ.డి కే. అరుణ కుడా కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. రైతులు శాంతియుతంగా చేసే ఉద్యమాలకు ఖచ్చితంగా ఎవ్వరు అధైర్య పడకుండా చేసే పోరాటాలు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నిన్న గద్వాలలో రైతులు కలెక్టర్ ఆఫీస్ ముందు చేసిన ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ కుడా రైతులను కలసి మద్దత్తు తెలపడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు రైతులకు అన్యాయం చేస్తే రైతుల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా బీఆర్ఎస్ పార్టీ, అండగా ఉంటుందని తెలిపారు. మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు దృష్టికి తీసుకువెళ్లి అవసరమైతే రైతుల పక్షాన ఉచితంగా ఎలాంటి పైసా ఖర్చు లేకుండా న్యాయపరంగా పోరాడడానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా కోర్టులకు వెళ్లి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు నారాయణ,అలెగ్జాండర్, చిన్నయ్య, భద్రయ్య, వెంకటేష్, మధు, ఈదన్న, శ్రీను, వీరన్న గౌడ్, మాణిక్య రెడ్డి, వెంకట్రాముడు, మధు ఎల్లప్ప, పవన్ కుమార్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు పెరుమాళ భాస్కర్**



వనపర్తి నవంబర్ 05(వుదయం ప్రతినిధి):పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ లో మంగళవారం జె వి వి నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి తమ పేర్లను నమోదు చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు పెరుమాళ భాస్కర్ తెలిపారు. ఈనెల 7వ తేదీన పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 14,15, 16వ తేదీలలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడుతాయన్నారు. ఈ పోటీలో 8, 9, 10వ తరగతి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పాల్గొన్నవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల అధ్యక్షుడు పెరుమాళ భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు వీరస్వామి, జిల్లా కోశాధికారి నాగశేషి, మండల ఉపాధ్యక్షుడు మరాటి రామకృష్ణ, ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు, గుండ్రాతి నరసింహ గౌడ్, డి కృష్ణయ్య, శర్మిస్రా దేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళల నియోజకవర్గ అధ్యక్షునిగా భూమాండ్ల బంగారి



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : నవంబర్ వుదయం ప్రతినిధి : ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడుగా మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన భూమాండ్ల బంగారి నియమకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీ చేసి వారికి నియమకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంగారి మీడియాతో మాట్లాడుతూ.... గత 16 సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ లలో వివిధ స్థాయిల్లో సేవలందించిన నన్ను గుర్తించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో సత్యం అహింస సత్యాగ్రహం వంటి గాందేయవాద మౌలిక సూత్రాలతో సేవదల్ బలోపేతనికి క్రమశిక్షణతో కూడిన కార్యకర్తలతో నిర్మిస్తూ తద్వారా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నా నియామకానికి సహకరించిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజు, రాష్ట్ర కోఆర్డినేటర్ సుబ్బురు శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం లకు ధన్యవాదాలు తెలిపారు.

# నవంబర్ 6 నుండి ఎన్యుమరేటర్ బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలి

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి నవంబర్ 05(వుదయం ప్రతినిధి):నవంబర్ 6 నుండి ఎన్యుమరేటర్ బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాయంత్రం వరకు ప్రతి ఎన్యుమరేటర్ కు ఉత్తర్వు కాపీ అందాలని, ఇంకా ఎవరైనా శిక్షణ పొందని ఎన్యుమరెటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. నవంబర్ 9 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్నందున నవంబర్ 6 నుండి 8 వ తేది లోపు బ్లాక్ లలో కుటుంబాల జాబితా సిద్ధం చేసి ప్రతి ఇంటి పై సమాచార స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. ప్రతి ఎన్యుమరేటర్ కు వారు సర్వే చేయాల్సిన ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిని చూపించాల్సిన బాధ్యత గ్రామీణ ప్రాంతంలో అయితే పంచాయతీ సెక్రెటరీ, మున్సిపాలిటీలలో అయితే వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్ లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన మెటీరియల్ వెంటనే అందరూ ఎన్యుమరెటర్లకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సిపిఓ భూపాల్ రెడ్డి, ఏవో కలెక్టరేట్ భాను ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, తహసిల్దార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో పాత పద్ధతిలో టెట్ నిర్వహించాలి



అలంపూర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)గత రెండు రోజుల కిందట వచ్చిన టెట్ నోటిఫికేషన్ గురించి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టెట్ పరీక్ష నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యర్థులకు చాలా ఇబ్బందికరంగా చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఆన్లైన్లో పరీక్ష నిర్వహించడం వలన ఒకే పరీక్ష వేర్వేరు క్వశ్చన్ పేపర్లు రావడం వల్ల ఒకరోజు సులభంగా ఒకరోజు కష్టంగా రావడం జరుగవచ్చని తెలిపారు. దానివల్ల విద్యార్థులు చాలా నష్టపోతారని తెలిపారు. కాబట్టి పరీక్ష ఒకే పేపర్ ఒకే రోజులో జరిగేటట్లు పాత పద్ధతిలో ఉంటే బాగుంటుందని తెలిపారు. కానీ కాంగ్రెస్ దీనికి విరుద్ధంగా నిర్వహించడం వల్ల కొంత మంది ఇబ్బంది పడతారని తెలిపారు. కాబట్టి గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు ఒకే క్వశ్చన్ పేపర్ పాత పద్ధతిలోనే నిర్వహించారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ఇకపై నిర్వహించే టెట్ పరీక్ష ఆఫ్ లైన్లో నిర్వహించాలని, ఆన్లైన్లో నిర్వహించడం వలన రవాణా సౌకర్యం లేక చాలామంది విద్యార్థులు పరీక్షకు సరైన సమయానికి పోలేక హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. టెట్ పరీక్షకు చాలా సుదూర ప్రాంతాలకు పరీక్ష కేంద్రం నిర్వహించడం వలన ఒకరోజు ముందుగానే వెళ్లి విద్యార్థులు చాలా కష్టాలు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఏ జిల్లా అభ్యర్థులకు ఆ జిల్లాలోని పరీక్ష నిర్వహించాలి. ఇకపై టెట్, డీఎస్సీ సొంత జిల్లాలోనే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ కన్వీనర్ ప్రదీప్ స్వామి, కో కన్వీనర్ భగత్ రెడ్డి, బిజెపి నాయకులు జనార్దన్, మధు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కరుణాకర్ రెడ్డి ను పరామర్శించిన ఎర్రబెల్లి



రాయపర్తి నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):మండలం కొండూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారులు కర్ర సరిత - రవీందర్ రెడ్డి చిన్న కుమారుడైన కర్ర కరుణాకర్ రెడ్డి (23) నిన్న రాత్రి హైదరాబాదులోని కీసర రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు - కరుణాకర్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లిగాంధీ హాస్పిటల్లి కు తరలించిన విషయం తెలుసుకొన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ మార్చురికి వెళ్లి, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పట్టు రైతుల అవగాహన సదస్సు...

**1 పెరుగుతున్న మల్బరి సాగు..ఏడాదికి ఐదు ఆరు పంటలతో రైతుకు అధిక ఆదాయం.**

**2 కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహాలతో మల్బరీ రైతులకు మేలు.**



ఎల్కతుర్తి నవంబర్ 5( వుదయం ప్రతి నిది ) ఎల్కతుర్తి మండల కేంద్రంలో సెరికల్చర్ కాంప్లెక్స్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులతో సెరికల్చర్ సైంటిస్టులు మరియు ఆర్టికల్చర్ హనుమకొండ గార్లతో పట్టు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టు సాగుపై రైతులు ఆసక్తి పెరుగుతుంది ఇతర వ్యవసాయ ఆధారిత పరిశ్రమలతో పోలిస్తే పట్టు పరిశ్రమ ఏడాది పొడవునా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఇస్తోంది. ఈ సందర్భంగా పట్టుపురుగుల సైంటిస్టులు రాఘవేంద్ర మరియు వినోద్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పట్టుపురుగుల పెంపకందారులుఎకరంకుమలబార్250గుడ్లు .తెచ్చుకోవాలి. వాటి నుండి పురుగులు బయటికి వచ్చిన తర్వాత మంచి నాణ్యమైన ఆకును కోసి ఇవ్వాలి పురుగులకు చల్లటి వాతావరణం తాకేలా వెంటిలేషన్ పద్ధతిని అలవర్చుకోవాలి గాలివీచే దిశగా మంచిగా పని చేసే విధంగా చూసుకోవాలి. పురుగులు సుమారు 20 నుంచి 25 రోజుల తర్వాత పట్టుగూళ్ళు అల్లుకోవడం దశకు చేరుతాయి ఆ సమయంలో రైతులు చంద్రికలను ఏర్పాటు చేసి పురుగులను వాటిపై వేయాలి. ఒకటి నుంచి ఐదు రోజుల్లో గూళ్ళు తయారవుతాయి ఆరో రోజు నుంచి పట్టుగూళ్ళలు చంద్రికల నుంచి వేరుచేసి రైతులు మార్కెట్కు తరలించాలి . ఈ విధంగా పట్టు రైతులు అధిక దిగుబడి సాధించవచ్చునని వారు సందర్భంగా తెలిపారు . పట్టు సాగు చేసే రైతు వివరణ.. మాకు ఉన్న రెండెకరాల భూమిలో మల్బరీ పంట సాగుతో మల్బరీ పురుగుల పెంపకంలో గత కొన్నేళ్లుగా చేస్తున్నాము మాకెంతో లాభసాటిగా ఉందని రైతు తెలిపారు రైతులకు సబ్సిడీ ఇలా... పట్టుపురుగుల పెంపకంలో రైతులు ఏర్పాటు చేసే షెడ్డు నిర్మాణం పరికరాల కోసం కేంద్ర ప్రభుత్వం కల్పించే సిల్క్ సమగ్ర 2 కింద బీసీ ఓసీలకు అందించే సబ్సిడీ షెడ్ల నిర్మాణం కోసం రెండు లక్షల 25 వేలు ప్లాంటేషన్ కోసం 50000 చంద్రికలు 3000 10 నెలకు 3000 రూపాయలు చొప్పున 10 రోజుల కోసం ఇతరుల పనుల కోసం ఒక లక్ష 80000 అందిస్తుంది రీలింగ్ స్టాండ్లకు 10,000 ఎనిమిది వందలు. అలాగే ఎస్సీ ఎస్టీలకు అందించే సబ్సిడీలు. మల్బరీషెడ్ల నిర్మాణం కోసం 2 లక్షల 92,500 సబ్సిడీ కల్పిస్తుంది ప్లాంటేషన్ కోసం 78,000 ఇరిగేషన్కు 65000 చంద్రికలు 800 10 కల్పిస్తుంది రైతులు రెండు ఎకరాల్లో మల్బరి సాగు చేయాల్సి ఉంటుంది కాబట్టి . రైతులు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో సెరి కల్చర్ డైరెక్టర్ అనసూయ వెంకటేశ్వర్లు సెరికల్చర్ ఆర్టికల్చర్ హనుమకొండ రా ఘవేంద్ర సైంటిస్ట్ మరియు వినోద్ కుమార్ యాదవ్ సైంటిస్ట్ రాఘవేంద్ర సైంటిస్ట్ సారంగపాణి ఎలుకతుర్తి ఎస్ ఓ కే సంజీవరెడ్డి భీమదేవరపల్లి ఎస్ ఓ రవీందర్ హనుమకొండ రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



కోదాడ టౌన్ నవంబర్ 5(వుదయం )ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయి లో జరగనున్న చెకుముకి సంబరాలు విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక కోదాడ డివిజన్ చెకుముకి కోఆర్డినేటర్ డిఎన్ స్వామి అన్నారు. జనవిజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు, చెకుముకి కోదాడ మండల కన్వీనర్ ఎం జానకిరామ్ తో కలిసి పట్టణంలో ఎస్ వి హై స్కూల్ లో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024 చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయి పోటీలు నవంబర్ 7న, మండల స్థాయి పోటీలు నవంబర్ 21న, జిల్లాస్థాయిలో నవంబర్ 28న, రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 14 ,15 ,16 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. చెకుముకి ప్రశ్నాపత్రాలను తెలుగు, ఇంగ్లీష్ మీడియం లలో పాఠశాలకు అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు కోదాడ మండల డివిజన్ కోఆర్డినేటర్ డిఎన్ స్వామి కాంటాక్ట్ నెంబర్ 9963615139 సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

# నేటి నుండి నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్లగొండ నవంబర్ 05(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వివరాల సేకరణకు గాను ఎన్యుమరేటర్లను, సూపర్వైజర్లను నియమించడమే కాకుండా ,వారికి శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని ఆమె వెల్లడించారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే కు 3964 ఎన్యుమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేయడం జరిగిందని, 3483 మంది ఎన్యుమరేటర్లను నియమించామని, అంతేకాక 349 మందిని రిజర్వులో ఉంచామని, మొత్తం 3832 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వేలో పాల్గొననున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు 349 మంది సూపర్వైజర్ లను, రిజర్వులో మరో 37 మందిని మొత్తం 386 మంది సూపర్వైజర్లను నియమించామని, గడిచిన రెండు రోజుల్లో అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. సమగ్ర కుటుంబ సర్వే కు ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చినప్పుడు జిల్లాలోని ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని, ఇందుకు ప్రజలు ఇంటి వద్ద అందుబాటులో ఉండి ఎన్యుమరేటర్లకు వివరాలను తెలియజేయాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను మేరకు ప్రశ్నావళిని రూపొందించడం జరిగిందని, వారు అడిగే సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా సరైన సమాచారం ఇచ్చి సహకరించాల్సిందిగా ఆమె కోరారు. ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చినప్పుడు ఇల్లు తాళం ఉన్నట్లయితే మరోసారి ఎన్యుమరేటర్లు తిరిగి ఆ ఇంటిని సందర్శించడం జరుగుతుందని, అందువల్ల ప్రజలు ఎలాంటి అపోహ చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సామాజిక ,ఆర్థిక, రాజకీయ, విద్య ,ఉపాధి మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కేవలం సమాచార సేకరణకు సంబంధించింది మాత్రమేనని, ఎలాంటి జనగణన, కుల గణన కాదని ఆమె స్పష్టం చేశారు.

# మనస్థాపంతో యువకుని ఆత్మహత్య



కోదాడ రూరల్ నవంబర్ 5(వుదయం )తమ చెల్లిని ప్రేమ పేరుతో నివేదిస్తున్నాడంటూ ఒక యువకుడిపై కొద్ది మంది యువకులు దాడి చేసిన నేపథ్యంలో సదరు యువకుడు మనస్థాపనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కూచిపూడి తండాలో మంగళవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ 24 కోదాడ పట్టణంలో పూల దుకాణంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. సోమవారం రాత్రి పట్టణానికి చెందిన పవన్, నందు, సిద్దు, నవీన్ తండాకు చెందిన సాయి పూల దుకాణం వద్దకు వచ్చి పవన్ చెల్లెల్ని ప్రేమ పేరుతో వేధిస్తున్నావని తనతో మాట్లాడాలంటూ తీసుకువెళ్లి హుజూర్నగర్ రోడ్ లోని ఫ్లైఓవర్ వద్ద శ్రీనివాస్ పై దాడి చేసినట్లు తెలిపారు. ఇంటికి వెళ్లిన శ్రీనివాస్ తనపై వచ్చిన అపనిందతో మనస్థాపం చెంది ఇంటిలో ఉన్న పురుగుల మందు సేవించి మృతి చెందాడని ,మృతుని తల్లి తేజావత్ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన.



చెన్నరావుపేట. ,నవంబర్05 (వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని చెన్నారావుపేట,ఉప్పరపల్లి కోనాపురం, గ్రామాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కొనుగోలు కేంద్రాలను నెక్కొండ సిఐ చంద్రమోహన్ సందర్శించి పరిశీలించడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

### ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో టెండర్ నిర్వహించాలి తెరాస మండల నాయకుడు జింగిటి శ్రీశైలం



ఊర్కొండ ,నవంబర్05(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా. ఊరుకొండ మండలం. ఈరోజు ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం జరిగే టెండర్ల గుడిలోని నిర్వహించేవారు కానీ టెండర్లు గుడి దగ్గర జరగకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. గుడి దగ్గర తప్పులు చేసినందుకు గాను గ్రామ ప్రజలు ప్రశ్నిస్తారని ముందుగానే ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు అనిపిస్తుంది. ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు స్థానిక నాయకులు గ్రామ ప్రజలు యువకులు పెద్దలు అందరూ కలిసి ఈ విషయం ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లాలని. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు స్థానిక నాయకులు యువకులు ప్రజలు కోరుతున్నారు. గుడి టెండర్లు ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లోనే జరిపించాలని స్థానిక ఎమ్మెల్యే ని కోరుతున్నారు. జంగిటి శ్రీశైలం టిఆర్ఎస్ మండల నాయకులు

# కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కౌన్సిలర్ లావణ్య రమేష్**

**పదవ వార్డు నాయకులకు,**

హైదరాబాద్,నవంబర్05(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బీసీ కుల గణన ను పదవ వార్డు యందు బుధవారం ఉదయం 10 గం.లకు అధికారికంగా మాదారం అంబేద్కర్ కమ్యూనిటీ భవన్ ఎదురుగా ప్రారంభించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ , పరకాల మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ సుష్మ , కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొంటారు. కావున వార్డు ప్రజలందరూ విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని స్థానిక కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ కోరారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



పరకాల నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):పరకాల పట్టణంలోని పలు ఆలయాలలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. నాగుల చవితి పర్వదినమును పురస్కరించుకొని పరకాల పట్టణ మరియు పరిసర ప్రాంత మహిళలు,ప్రజలు పలు ఆలయాలను దర్శించుకుని ఆలయ ప్రాంగణంలోని పుట్టలో పాలు పోసి భక్త శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు, పిసిసిఎఫ్ హామీతో దీక్ష విరమించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ,నవంబర్05(వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టౌన్ మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట గత రెండు రోజులుగా సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం సీనియర్ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు మరియు పిసిసిఎఫ్ గారు ఇచ్చిన హామీతో ఆమరణ నిరాహార దీక్ష విరమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరంపజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు కట్టే పన్నుతో జీతాలు తీసుకుంటున్న ఫారెస్ట్ అధికారులు ప్రజా వ్యతిరేకులుగా మారితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వ హరీష్ బాబు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులపై బాధితులు తిరగబడితే పరిస్థితి చేయిజారి పోతుందని, అటవీ అధికారులు తిరగ లేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు హామీ మేరకు దీక్ష విరమిస్తున్నామని, ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకొనడమే కాకుండా అటవీ శాఖ అధికారులు చేస్తున్న అక్రమాలపై హైదరాబాదులో సమీక్షా సమావేశం నిర్వహించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. గత రెండు రోజులుగా పీసీసీఎఫ్ ఏలు సింగ్ మేరు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం మరియు కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్లో విచారణ జరుపుతున్నారని, అలాగే రేంజిలలో విజిలెన్స్ విచారణ ప్రారంభమైందని, అక్రమాలకు పాల్పడిన అధికారులను ఎవర్నీ వదిలేది లేదని హెచ్చరించారు.